

పాఠశాల స్థలం కబ్జా!

విలువైన స్థలంపై కన్నేసిన వైసీపీ ప్రజాప్రతినిధులు

గత వైసీపీ ప్రభుత్వంలో యథేచ్ఛగా అక్రమాలకు పాల్పడిన వైసీపీ నేతలు, ప్రజాప్రతినిధులు కూటమి ప్రభుత్వంలోనూ రెచ్చిపోతున్నారు. మొవ్వ మండలం భట్లపెనుమర్రు గ్రామంలోని సీబీసీఎన్‌సీ(ఉత్తర సర్కార్ బాప్టిస్ట్ చర్చిల సంఘం) పాఠశాల స్థలంపై కన్నేశారు. భూ రికార్డుల్లో పేరు మార్చి గత నెల 8న భవనాలను కూల్చేశారు. గ్రామస్థులు తిరగబడతారని తెలిసి ఇక్కడ కమ్యూనిటీహాలు నిర్మిస్తున్నామని ప్రచారం చేస్తున్నారు. దీనిపై స్థానికులు, సీబీసీఎన్‌సీ పాఠశాల ప్రతినిధులు గత సోమవారం కలెక్టర్‌కు ఆధారాలతో సహా ఫిర్యాదు చేశారు. ఆక్రమణలను అడ్డుకోవాలని వేడుకున్నారు.

వందేళ్ల చరిత్ర కలిగిన పాఠశాల వైసీపీ ప్రభుత్వంలో మూత

- భట్లపెనుమర్రులో సీబీసీఎన్‌సీకి 29 సెంట్ల స్థలం
- భూ రికార్డుల్లో వైసీపీ నేత స్థలంగా పేరు మార్పు
- గత నెల 8న పాఠశాల భవనాలు కూల్చివేత
- కమ్యూనిటీ హాలు నిర్మిస్తున్నామని ప్రచారం
- కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన సీబీసీఎన్‌సీ పాఠశాల ప్రతినిధులు, గ్రామస్థులు

ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం: భట్లపెనుమర్రు గ్రామంలో సర్వే నెంబరు 196/1లో ఆరు సెంట్ల స్థలంలో వంద సంవత్సరాల క్రితం సీబీసీఎన్‌సీ (ఉత్తర సర్కార్ బాప్టిస్ట్ చర్చిల సంఘం) పాఠశాలను నిర్మించారు. స్థానికంగా చిన్నారులకు పాఠశాల ఉపయోగపడుతుండటంతో సమీపంలో సర్వే నెంబరు 200/1లో 23 సెంట్ల స్థలాన్ని స్థానిక పెద్ద చలసాని వెంకటరత్నం 1942లో పాఠశాలకు దానంగా ఇచ్చారు. ఈ స్థలంలో చలసాని సీతారామయ్య 1948లో పాఠశాల భవనం సొంత ఖర్చులతో నిర్మించారు. గతంలోని పాఠశాల భవనాన్ని టీచర్ల నివాసం ఉండేందుకు ఉపయోగించుకునేలా, కొత్త భవనాన్ని పాఠశాలగా వినియోగించుకునేలా అప్పటి పెద్దలు నిర్ణయం తీసుకున్నారు. 2022 వరకు ఈ పాఠశాల నడిచింది.

27న పంచాయతీ తీర్మానం

పాఠశాల స్థలంపై కన్నేసిన స్థానిక ప్రజాప్రతినిధులు ఈ నెల 27వ తేదీన పంచాయతీ అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. పాఠశాలకు చెందిన స్థలంలో కమ్యూనిటీహాలు నిర్మాణం చేయాలనే ప్రతిపాదనను అజెండాలో చేర్చారు. ఈ అంశంపై పంచాయతీ ఉపసర్పంచ్‌తోపాటు కొందరు పాలకవర్గ సభ్యులు గ్రామంలో ఇప్పటికే కమ్యూనిటీహాలు విశాలమైన స్థలంలో ఉందని, మళ్లీ కొత్తగా కమ్యూనిటీహాలు నిర్మాణం కోసం పాఠశాల స్థలాన్ని కావాలని ఎందుకు కోరుతున్నారని, నిధులు అందుబాటులో ఉన్నాయా అని ప్రశ్నించారు. సర్పంచ్, ఎంపీపీ సూచనలతోనే ఈ ప్రతిపాదన పెట్టామని పంచాయతీ సెక్రటరీ చెప్పడం గమనార్హం. మెజార్టీ సభ్యుల ఆమోదం లేకుండానే పాఠశాల స్థలంలో కమ్యూనిటీహాలు నిర్మాణం చేయాలని కుట్రపూరితంగా తీర్మానం చేశారని గ్రామస్థులు, సీబీసీఎన్‌సీ కమిటీ సభ్యులు కలెక్టర్‌కు ఇచ్చిన ఫిర్యాదులో వివరించారు. ఆక్రమణదారులకు మండలస్థాయి అధికారులు సహకరిస్తున్నారని, ఈ అంశంపై విచారణచేసి తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను వేడుకున్నారు.



భట్లపెనుమర్రులోని సీబీసీఎన్‌సీ పాఠశాల భవనాన్ని కూలగొట్టిన ప్రదేశం

రెవెన్యూ రికార్డుల్లో పేరు మార్చేసి..

గత వైసీపీ ప్రభుత్వం 2022లో ఎయిడెడ్ పాఠశాలలను మూసివేసింది. అన్ని ఎయిడెడ్ పాఠశాలలతో పాటే భట్లపెనుమర్రులోని సీబీసీఎన్‌సీ పాఠశాల కూడా మూతపడింది. ఇదే అదనుగా భావించిన అప్పటి వైసీపీ ఎమ్మెల్యే అనుచరుడిగా ఉన్న వ్యక్తి పేరున పాఠశాల స్థలాన్ని రెవెన్యూ రికార్డుల్లో మార్పు చేశారు. ఈ వ్యవహారం అంతా గుట్టు చప్పుడు కాకుండా జరిగింది. పాఠశాల స్థలం ఖాళీగా ఉండటంతో వైసీపీకి చెందిన స్థానిక ప్రజాప్రతినిధి, మండల స్థాయి ప్రజా ప్రతినిధి మిగతా 6లో..



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీశ, చిత్రంలో ఈవో శీనానాయక్, సీపీ రాజశేఖర్ బాబు

దసరా ఉత్సవాలకు పక్కా ప్రణాళిక

సెప్టెంబర్ 22 నుంచి 11 రోజుల పాటు నిర్వహణ

- ఉత్సవాల నిర్వహణలో అధికారుల సమన్వయం కీలకం
- సామాన్య భక్తుల సంతృప్తికే తొలిప్రాధాన్యం
- మూలా నక్షత్రం రోజున రెండు లక్షల వరకు రానున్న భక్తులు
- నిరంతర పర్యవేక్షణకు కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు
- సాంకేతికత, ఏఐ టూల్స్ అనుసంధానంతో మెరుగైన సేవలు
- కలెక్టర్ లక్ష్మీశ, ఈవో శీనానాయక్, సీపీ రాజశేఖర్ బాబు

6

ఉత్సవాలలో విశిష్ట అర్చనలు రద్దు? 6

గంజాయి విక్రయిస్తున్న 10 మంది అరెస్టు

- నిందితుల్లో నలుగురు మైనర్లు, ఒక మహిళ
- 6.225 కిలోల గంజాయి స్వాధీనం



వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ రాజా

మచిలీపట్నం క్రైమ్, జూలై 29 (ఆంధ్రజ్యోతి): గంజాయి విక్రయిస్తున్న పది మందిని పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద 6.225 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసు వివరాలను బందరు డీఎస్పీ సీహెచ్.రాజా చిలకలపూడి పోలీస్ స్టేషన్‌లో మంగళవారం వెల్లడించారు. గంజాయి విక్రయాలపై అందిన సమాచారం మేరకు మాచవరం మెట్టు రెడ్ పిచ్ వద్ద ఎస్‌ఐ యు.ఎల్.సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో పోలీసులు తనిఖీలు చేపట్టారు. గంజాయి విక్రయిస్తున్న షేక్ బాబావలీ, దాసరి శ్రీసాయిశంకర్, మహ్మమద్ తలహా, చప్పిడి సంతోష్, రమణి అశోక్, బలగం రామలక్ష్మితో పాటు మరో నలుగురు మైనర్‌లను అరెస్టు చేశారు. మైనర్‌లను హోమ్‌కు తరలించి, మిగిలిన ఐదుగురు పురుషులు, ఒక మహిళను కోర్టులో హాజరు పరిచారు. ఈ సందర్భంగా డీఎస్పీ రాజా మాట్లాడుతూ బందరు సబ్ డివిజన్ పరిధిలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి అండర్ కవర్ ఆపరేషన్‌లు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో సీఐ షేక్ అబ్దుల్ నబీ, ఎస్‌ఐ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.



కేసు వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ శ్రీనివాసరావు

అంతర్ జిల్లా దొంగల అరెస్టు

6

శ్రీరామపాదక్షేత్రంలో మహావస్త్ర సమర్పణ రేపు

- రికార్డు స్థాయిలో 2 వేల మీటర్ల వస్త్రాన్ని సమర్పించనున్న భక్తులు

6

కొడాలి నానిపై తదుపరి చర్యలు నిలుపుదల

- పోలీసులపై అనుచిత వ్యాఖ్యల కేసులో హైకోర్టు ఉత్తర్వులు
- విచారణ నెల రోజులకు వాయిదా

8

మహిళల ఉచిత ప్రయాణానికి ఆర్టీసీ బస్సుల సన్నద్ధం!

8

కలిసే ముంచారు!

అంపాపురం రియల్ మోసంలో వెలుగులోకి మరో కోణం

- వీవీఆర్ హౌసింగ్ ప్రైవేట్ లిమిటెడ్, సాంబిరెడ్డి మధ్య రహస్య ఒప్పందం
- సాంబిరెడ్డి ద్వారా ఫైనాన్స్ తీసుకున్న వీవీఆర్ హౌసింగ్
- విక్రయించిన ప్లాట్లను సాంబిరెడ్డికి తనఖా పెట్టిన రియల్ సంస్థ
- వీవీఆర్ పార్టనర్ చనిపోయిన తర్వాత రంగంలోకి దిగిన సాంబిరెడ్డి
- కానుమోలు సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో 6.84 ఎకరాలకు రిజిస్ట్రేషన్
- 2014లో వ్యవసాయేతర భూమికి పాస్ పుస్తకాలు పొందిన సాంబిరెడ్డి
- వైసీపీ ప్రభుత్వంలో భూమి స్వాధీనం.. పామాయిల్ సాగు



అంపాపురం రియల్ మోసంలో మరో కోణం వెలుగుచూసింది. వీవీఆర్ హౌసింగ్ ప్రైవేట్ లిమిటెడ్, సాంబిరెడ్డి కలిసే ప్లాట్ల కొనుగోలుదారులను ముంచేశారని ఆరోపణలు వస్తున్నాయి. సాంబిరెడ్డి ద్వారా ఫైనాన్స్ తీసుకున్న రియల్ ఎస్టేట్ సంస్థ నగదు తిరిగి చెల్లించలేక విక్రయించిన ప్లాట్లను ఆయనకే తనఖా పెట్టినట్టు తెలిసింది. వీవీఆర్ పార్టనర్ ఒకరు చనిపోయిన తర్వాత రంగంలోకి దిగిన సాంబిరెడ్డి 6.84 ఎకరాలను తన కుటుంబ సభ్యుల పేరుతో రిజిస్ట్రేషన్ చేయించేసుకున్నారు. వ్యవసాయేతర భూమికి పట్టాదారు పాస్ పుస్తకాలు కూడా పొంది దర్జాగా పామాయిల్ సాగు చేస్తున్నారు.



వ్యవసాయేతర నమోదైన స్థలంలో పామాయిల్ సాగు (ఇన్‌సెట్‌లో) వ్యవసాయేతర భూమిగా పంచాయతీ రసీదు

(ఆంధ్రజ్యోతి, హనుమాన్‌జంక్షన్ రూరల్): ప్రభుత్వ వ్యవస్థలను అడ్డం పెట్టుకుని ప్లాట్ల కొనుగోలుదారులను నిలువునా ముంచిన అంపాపురంలోని రియల్ ఎస్టేట్ సంస్థ వీవీఆర్ హౌసింగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ప్రస్తుతం వెంచర్ స్థలం తమ స్వాధీనంలో ఉందని చెప్పుకుంటున్న సాంబిరెడ్డి మధ్య రహస్య ఒప్పందం వెలుగులోకి వచ్చింది. వీవీఆర్ హౌసింగ్ ప్రాజెక్టుకు ప్రైవేటు వ్యక్తి సాంబిరెడ్డి ఫైనాన్స్ ఇచ్చినట్టు తెలుస్తోంది. సంస్థ ఆ డబ్బులు తిరిగి చెల్లించకపోవటంతో కొనుగోలుదారులకు విక్రయించిన ప్లాట్లను ఆ వ్యక్తికి తనఖా పెట్టినట్టు సమాచారం. దీనిని మిగతా 6లో..

పీజీఆర్ఎస్, ఆంధ్రజ్యోతికి కృతజ్ఞతలు

కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఏర్పాటు చేసిన పీజీఆర్ఎస్(పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం), ఆంధ్రజ్యోతి మద్దతుతోనే పోరాటం చేస్తున్నామని బాధితులు తెలిపారు. తమ పోరాటానికి అండగా నిలిచిన పీజీఆర్ఎస్, 'ఆంధ్రజ్యోతి'కి కృతజ్ఞతలు చెప్పారు. తమ భూమి తమకు అప్పగిస్తే చాలని కోరారు.

పాస్ పుస్తకాలు రద్దుకు సిఫార్సు

గుగూల్ మ్యాప్ ఆధారంగా బాధితుడు రఘువీర్‌శర్మ గత 20 సంవత్సరాలుగా తీసిన ఆధారాలతో వ్యవసాయేతర భూమిగా నమోదైన భూమికి పట్టాదారు పాసుపుస్తకాలు ఇచ్చారని రెవెన్యూ అధికారుల ముందు నిరూపించారు. దీంతో రెవెన్యూశాఖ అధికారులు కూడా పరిశీలన జరిపి, తప్పు జరిగిందని ధ్రువీకరించారు. పట్టాదారు పాసు పుస్తకాల రద్దుకు సిఫార్సు చేశారు.

రెవెన్యూ బరితెగింపు!

పారామౌంట్ కంపెనీకి చుక్కలు చూపిస్తున్న తహసీల్దార్ కార్యాలయం

- పెనుగంచిప్రోలులో పరిశ్రమ విస్తరణకు 8 ఎకరాలు కొనుగోలు
- ల్యాండ్ కన్వర్షన్ కోసం దరఖాస్తు.. రూ.లక్షల్లో లంచం డిమాండ్
- జగ్గయ్యపేట ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేసిన యాజమాన్యం
- రెవెన్యూ అధికారులను మందలించిన శ్రీరాం తాతయ్య
- అయినా సరే లంచం ఇవ్వాల్సిందేనంటూ రెవెన్యూ అధికారుల పట్టు
- తాత్కాలికంగా యూనిట్ విస్తరణ నిలుపుదల చేసిన యాజమాన్యం

(ఆంధ్రజ్యోతి, విజయవాడ): ఉమ్మడి కృష్ణాజిల్లాలో పారిశ్రామికంగా పురోగమిస్తున్న జగ్గయ్యపేట, పెనుగంచిప్రోలు, బాపులపాడు మండలాల్లో పారామౌంట్ ఇండస్ట్రీ యాజమాన్యం పలు యూనిట్లను ఏర్పాటు చేసింది. పెనుగంచిప్రోలు మండలంలో పరిశ్రమను విస్తరించటానికి గాను ఇటీవల ఎనిమిది ఎకరాల భూములను కొనుగోలు చేసింది. ల్యాండ్ కన్వర్షన్ కోసం దరఖాస్తు చేసుకుంటే స్థానిక రెవెన్యూ అధికారి ఒకరు పారిశ్రామిక సంస్థ నుంచి లంచం డిమాండ్ చేయటం సంచలనం సృష్టిస్తోంది. ఈ పంచాయితీ జగ్గయ్యపేట ఎమ్మెల్యేకు చేరింది. రెవెన్యూ అధికారికి ఎమ్మెల్యే ఫోన్ చేసి మందలించారు. అయినా కూడా ఆ రెవెన్యూ అధికారి తాను తగ్గేది లేదని లంచం ఇవ్వాల్సిందేనని పట్టుబట్టడంతో మిగతా 6లో..



వందలాది మందికి ఉపాధి కల్పించిన సంస్థకు చుక్కలు

పారామౌంట్‌కు ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో రెండు యూనిట్లు ఉన్నాయి. పెనుగంచిప్రోలు మండలంలో జాతీయ రహదారి పక్కనే యూనిట్ ఉంది. కృష్ణాజిల్లా మల్లవల్లిలో కూడా ఈ కంపెనీకి సంబంధించిన యూనిట్ ఉంది. అన్ని యూనిట్లు కూడా ఐరన్ ఫ్రేమింగ్స్ సంబంధించినవే ఉన్నాయి. ఈ మూడు ప్రాంతాల్లో కూడా వందల మందికి ఈ సంస్థ ఉపాధి అవకాశాలను కల్పిస్తోంది. అలాంటి సంస్థకు ల్యాండ్ కన్వర్షన్‌కు దరఖాస్తు చేసుకుంటే .. లంచాలు డిమాండ్ చేయటం గమనార్హం.

> గ్రామాల్లో పరిశ్రమలను నెలకొల్పి ఉద్యోగాల సృష్టి జరపాలని ఒకవైపు ప్రభుత్వం కృషి చేస్తుంటే మరోవైపు అవినీతి రుచి మరిగిన రెవెన్యూ అధికారులు ప్రభుత్వ ఉద్దేశానికి మకిలి పట్టిస్తున్నారు. బరితెగించి మరీ లంచాలు డిమాండ్ చేస్తున్నారు. పారామౌంట్ కంపెనీ పెనుగంచిప్రోలు మండలంలో భూములు కొనుగోలు చేసి పరిశ్రమ విస్తరణలో భాగంగా ల్యాండ్ కన్వర్షన్‌కు దరఖాస్తు చేసుకుంటే పైసలిస్తేనే ఫైల్ ముందుకు కదులుతుందని భీష్మించుకుర్చున్నారు. స్థానిక ఎమ్మెల్యే మందలించినా తీరు మార్చుకోకపోవడంతో విసిగిపోయిన కంపెనీ యాజమాన్యం విస్తరణ పనులను వాయిదా వేసుకుంది. దీంతో రెవెన్యూ అధికారుల తీరుపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

కోస్టల్ లోకల్ ఏరియా బ్యాంక్ లిమిటెడ్
కార్పొరేట్ ఆఫీసు: విజయవాడ, డోర్ నెం.59-12-6, గ్రీన్ లైన్, గాయత్రినగర్, ఘంటసాలవారి వీధి, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా-520008.

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)
(అపెండిక్స్ IV SARFAESI చట్టం నందలి రూల్-8(1) ప్రకారం)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (54/2002) ప్రకారం **కోస్టల్ లోకల్ ఏరియా బ్యాంక్ లిమిటెడ్, ఉయ్యూరు బ్రాంచ్, ఉయ్యూరు, కృష్ణా జిల్లా** యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సెక్షన్ 13(2) కు అనుబంధమైన నిబంధన 3 ప్రకారం సంక్రమించిన అధికారములతో సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 సదరు నోటీసు తేది నుండి 60 రోజులలోగా నోటీసులో పేర్కొనబడిన **అకౌంట్ నెం.96010096843** క్రింద **రూ.2,60,824/- (అక్షరాల రెండు లక్షల అరవై వేల ఎనిమిది వందల ఇరవై నాలుగు రూపాయలు మాత్రమే)** మరియు **తేది.20.05.2025** నుండి వడ్డీ కలుపుకుని మొత్తమును చెల్లించవలసినదిగా **ఋణగ్రహీత : శ్రీమతి లావేటి దుర్గ, భర్త : లేటు లావేటి శ్రీనివాసరావు, (ఋణగ్రహీత లేటు శ్రీ లావేటి శ్రీనివాసరావు యొక్క చట్టపరమైన వారసులు)**, డి నెం.2-514, కలవగట్టు, ఉయ్యూరు-521165, ఉయ్యూరు మండలం, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్ **మరియు సహ-ఋణగ్రహీత : శ్రీ లావేటి సూర్యనారాయణ, తండ్రి : లావేటి రామి నాయుడు**, డి నెం.2-514, కలవగట్టు, ఉయ్యూరు-521165, ఉయ్యూరు మండలం, కృష్ణా జిల్లా, ఆం.ప్ర., **మరియు హామీదారు : శ్రీ చనాపతి దుర్గా ప్రసాద్, తండ్రి : బంగారు నాయుడు**, డి నెం. 3-372, కలవగట్టు, 3వ వార్డు, ఉయ్యూరు-521165, కృష్ణా జిల్లా, ఆం.ప్ర., వారిని కోరుతూ **తేది.20.05.2025** న **డిమాండ్ నోటీసును** జారీచేయడమైనది.

సదరు ఋణగ్రహీత డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 చట్టంలోని సెక్షన్ 13, సబ్-సెక్షన్(4) కు అనుబంధమైన రూల్ 8 ప్రకారం దిగువ వివరించిన ఆస్తిని **25-07-2025** తేదిన **స్వాధీనత తీసుకోవడమైనదని** ఋణగ్రహీత/హామీదారు, ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

సర్ఫేసీ చట్టం సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) ప్రకారము ఋణగ్రహీత తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరు. ముఖ్యంగా ఋణగ్రహీత/హామీదారులు మరియు ప్రజానీకమును ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదనియు మరియు సదరు ఆస్తితో జరిపే ఏ లావాదేవీలైనా **రూ.2,60,824/- (అక్షరాల రెండు లక్షల అరవై వేల ఎనిమిది వందల ఇరవై నాలుగు రూపాయలు మాత్రమే)** మరియు **తేది.20.05.2025** నుండి వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు మొదలగునవి **కోస్టల్ లోకల్ ఏరియా బ్యాంక్ లిమిటెడ్, ఉయ్యూరు బ్రాంచ్, ఉయ్యూరు, కృష్ణా జిల్లా** వారి ఛార్జీకి లోబడి ఉంటాయి. ఒకవేళ డిమాండ్ నోటీసు జారీచేసిన తరువాత జమలు ఉన్నట్లయితే అవి సర్దుబాటు చేయబడును.

స్థిరాస్తి వివరములు:
కృష్ణా జిల్లా, ఉయ్యూరు సబ్-రిజిస్ట్రార్ పరిధి, ఉయ్యూరు నగర పంచాయితీ & మండలం, ఉయ్యూరు గ్రామం, సమీప డి నెం.7-497, ఆర్.ఎస్ నెం.648, 649, 993, ప్లాట్ నెం.151 నందు దక్షిణం వైపున, 100.6 చ॥గజములలోని ఖాళీ స్థలం. హద్దులు : **తూర్పు** : 33.0 అ॥ల వెడల్పు రోడ్డు - 60.0 అ॥లు, **దక్షిణం**: 33.0 అ॥ల వెడల్పు రోడ్డు - 0.0 అ॥లు, **పడమర** : 33.0 అ॥ల వెడల్పు రోడ్డు - 44.0 అ॥లు, **ఉత్తరం**: ప్లాట్ నెం.151 నందు ఆస్తి యొక్క ఉత్తరం వైపున - 41.3 అ॥లు. **ఉయ్యూరు జెఎస్‌ఆర్‌ఓ. రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.4625/2016, తేది.07.10.2016** ప్రకారం **(1) శ్రీ లావేటి సూర్యనారాయణ, తండ్రి: రామి నాయుడు మరియు (2) శ్రీ లావేటి శ్రీనివాస రావు, తండ్రి: లావేటి సూర్యనారాయణ** గార్ల పేరున గల ఆస్తి.

తేది: 25.07.2025, ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి, కోస్టల్ లోకల్ ఏరియా బ్యాంక్ లిమిటెడ్

ఆంధ్రజ్యోతి
WE ARE HIRING
ఆంధ్రజ్యోతి దినపత్రికలో HR డిపార్ట్‌మెంట్ నందు **HR ASSISTANT** గా పనిచేయుటకు అనుభవము, అర్హత గల ఉత్సాహవంతులైన యువకులు కావలెను.
అర్హత, అనుభవమును బట్టి జీతభత్యములు ఇవ్వబడును.
కంప్యూటర్ పరిజ్ఞానం మరియు తెలుగు, ఇంగ్లీష్ టైపింగ్ వచ్చిన వారు కావలెను.
అర్హత : ఏదైనా డిగ్రీ వయస్సు : 20-35 సం॥ల లోపు
ఆసక్తిగల అభ్యర్థులు తమ పూర్తి బయోడేటా, పాస్‌పోర్ట్ సైజు ఫొటో, సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలతో ది. 30-07-2025 ఉ॥ 10 గంటల నుండి 1 గంట లోపు ఈ క్రింది అడ్రసు నందు సంప్రదించగలరు.
ఆంధ్రజ్యోతి కార్యాలయం
సర్వే నెం. 70/1&2, వెదురుపావులూరు, ముస్తాబాద, గన్నవరం మండలం, కృష్ణాజిల్లా - 521107
నోట్ : రామవరప్పాడు 2వ ఫ్లైఓవర్ దిగిన తరువాత కుడివైపునకు తిరగవలెను.

శరన్నవరాత్రి ఉత్సవాలకు సన్నాహాలు



- దసరా ఉత్సవాల నిర్వహణలో అధికారుల సమన్వయం కీలకం
- సామాన్య భక్తుల సంతృప్తికే ప్రాధాన్యం
- సాంకేతిక, ఏఐ టూల్స్ వినియోగానికి సన్నద్ధం
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, సీపీ రాజశేఖర్ బాబు

ఇంద్రకీలాద్రి, జూలై 29 (ఆంధ్రజ్యోతి): ఇంద్రకీలాద్రిపై దుర్గామల్లేశ్వర దేవస్థానంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో సామాన్య భక్తులకు తొలి ప్రాధాన్యత ఇస్తూ ప్రణాళిక ప్రకారం అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి సాంకేతికత, ఏఐ టూల్స్ అనుసంధానంతో మధురానుభూతి కలిగించేలా ఈ ఏడాది ఉత్సవాలు నిర్వహించనున్నట్టు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, సీపీ ఎస్వీ రాజశేఖర్ బాబు తెలిపారు. దుర్గగుడిలో సెప్టెంబరు 22 నుంచి అక్టోబరు 2 వరకు 11 రోజుల పాటు జరగనున్న దసరా ఉత్సవాలపై మంగళవారం కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన కలెక్టరేట్‌లో సమన్వయ శాఖల అధికారుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సీపీ రాజశేఖర్ బాబు, జేసీ ఎస్.ఇలక్కియా, దుర్గగుడి ఈవో శీనానాయక్ తదితరులు రెవెన్యూ, దేవదాయ, పోలీస్, వీఎంసీ, పౌరసరఫరాలు, వైద్య, ఆరోగ్యం, విద్యుత్, రవాణా, ఆర్అండ్‌బీ, సమాచార పౌరసంబంధాలు తదితర శాఖల ఆధ్వర్యంలో చేపట్టవలసిన పనులపై చర్చించారు. ప్రత్యేక పూజలు, అమ్మవారి అలంకరణలు, భక్తుల క్యూలు, బారికేడింగ్, ఆన్‌లైన్ కరెంట్ బుకింగ్ కౌంటర్లు, పార్కింగ్, మంచి నీటి సరఫరా, పారిశుద్ధ్యం, ఘాట్‌ల వద్ద షవర్ల ఏర్పాటు, భద్రతా వ్యవస్థ, ప్రసాదాల తయారీ, పంపిణీ, పబ్లిక్ అడ్రెసింగ్ సిస్టమ్, వైద్య శిబిరాలు, పాస్‌ల జారీ, సూచికల బోర్డులు ఏర్పాటు, తదితరాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దిశా నిర్దేశం చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ఏటా దసరా ఉత్సవాలకు భక్తుల సంఖ్య పెరుగుతోందని, ఈ ఏడాది రోజుకు సుమారు లక్ష మంది భక్తులు అమ్మవారి దర్శనానికి వస్తారని, మూలా నక్షత్రం రోజున రెండు లక్షల వరకు భక్తులు వచ్చే అవకాశం ఉందన్నారు. రాష్ట్రంతో పాటు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి కూడా భక్తులు తరలి వస్తారని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయనున్నట్టు తెలిపారు. నిరంతర పర్యవేక్షణకు కమాండ్ కంట్రోల్‌రూమ్ ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు. ప్రతి శాఖ నుంచి ఒక అధికారి ఇక్కడ ఉంటారన్నారు. క్యూలు, లడ్డూ ప్రసాదం, అన్నదానం, పారిశుద్ధ్యం, తాగునీరు, ప్రతి అంశంపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్టు తెలిపారు. దసరా ఉత్సవాలు, విజయవాడ ఉత్సవ్ నేపథ్యంలో అవసరం మేరకు ఇతర జిల్లాల సిబ్బంది సేవలను కూడా వినియోగించనున్నట్టు వెల్లడించారు. సెప్టెంబరు 20 నాటికే ఏర్పాట్లను పూర్తిచేసి సర్వసన్నద్ధంగా ఉండాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. సమావేశంలో దుర్గగుడి స్థానాచార్యుడు వి.శివప్రసాద్ శర్మ, ప్రధాన అర్చకుడు ఎల్.దుర్గాప్రసాద్, ఆర్డీవో ఎం.లక్ష్మీనరసింహం, డీసీపీ కె.జి.వి.సరిత, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో కలెక్టర్ లక్ష్మీశ, వివిధ శాఖల ఉన్నతాధికారులు

డ్రోన్లు, సీసీ కెమెరాలతో పర్యవేక్షణ

- సీపీ రాజశేఖర్‌బాబు

గతేడాది దసరా ఉత్సవాలలో చిన్న చిన్న లోపాలను సరిదిద్ది ఈ ఏడాది భక్తులకు ఎటువంటి అసౌకర్యం రాకుండా గట్టి ఏర్పాట్లు చేస్తున్నాం. ఈ ఉత్సవాలలో 42 డ్రోన్లు అందుబాటులో ఉంటాయి. విజయవాడ కమిషనరేట్ పరిధిలో సుమారు ఐదువేల సీసీ కెమెరాలు ఉన్నాయి. ఈ-డిస్ప్లాయ్‌మెంట్ యాప్‌తో పాటు అస్త్రం ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ యాప్ పూర్తిస్థాయిలో అందుబాటులో ఉన్నాయి. ట్రాఫిక్, పార్కింగ్ ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నాం.



భక్తుల మనోభావాలకు అనుగుణంగా ఏర్పాట్లు

-ఈవో శీనానాయక్

దుర్గగుడిలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను ప్రభుత్వ మార్గదర్శకాలు, కలెక్టర్ నేతృత్వంలో అత్యంత వైభవంగా నిర్వహించనున్నాం. భక్తుల మనోభావాలకు అనుగుణంగా ఉత్సవాల నిర్వహణకు సమన్వయ శాఖల అధికారులతో కలిసి కృషి చేయనున్నాం.

ఉత్సవాలలో విశిష్ట అర్చనలు రద్దు?

- వీఐపీలకే అంతరాలయ దర్శనం..
- సాధారణ భక్తులు రూ.300లకే పరిమితం
- సమన్వయ కమిటీ సమావేశంలో అధికారుల వివాదాస్పద ప్రతిపాదనలు
- తీవ్ర అభ్యంతరాలను వ్యక్తం చేసిన ఆలయ వైదిక కమిటీ

ఇంద్రకీలాద్రి, జూలై 29 (ఆంధ్రజ్యోతి): దుర్గామల్లేశ్వర దేవస్థానంలో ఈ ఏడాది దసరా ఉత్సవాలను పురస్కరించుకుని మంగళవారం కలెక్టర్ జి.లక్ష్మీశ కలెక్టరేట్‌లో నిర్వహించిన దసరా ఉత్సవాల సమన్వయ కమిటీ సమావేశంలో పలువురు అధికారుల వివాదాస్పద ప్రతిపాదనలను ఆలయ అర్చకస్వాములు, ఉద్యోగులు వ్యతిరేకిస్తున్నారు. దసరా ఉత్సవాలలో దుర్గమ్మకు ఎంతో ప్రీతికరమైన ప్రత్యేక విశిష్ట అర్చనలు (ఖడ్గమాల, చండీ హోమం, శ్రీచక్రనవావరణార్చన, ప్రత్యేక కుంకుమార్చన)లలో పాల్గొనటానికి పెద్ద ఎత్తున ఉభయదాతలు ఆసక్తి చూపుతారు. కొందరు ఉభయదాతలు ప్రతీఏడాది జరిగే దసరా ఉత్సవాలలో విశిష్ట అర్చనలలో పాల్గొనటం ఆనవాయితీ. అయితే ఉత్సవ సమన్వయ కమిటీ సమావేశంలో ఓ అధికారి ప్రత్యేక విశిష్ట అర్చనలు రద్దు చేయాలని ప్రతిపాదనలు చేసినట్టు తెలిసింది. విశిష్ట అర్చనల్లో ఉభయదాతలు పాల్గొనకుండా కేవలం దేవస్థానం అర్చకులు మాత్రమే నిర్వహించాలని చేసిన ప్రతిపాదనపై వైదిక కమిటీసభ్యులు, అర్చకస్వాములు ఆగ్రహం వ్యక్తం చేశారు. దశాబ్దల తరబడి దుర్గమ్మ సన్నిధిలో జరిగే ప్రత్యేక విశిష్ట అర్చనలకు అధిక ప్రాధాన్యత ఉంటుందని, అటువంటి అర్చనలు రద్దు చేయటం ఎంతవరకు భావ్యమని వైదిక కమిటీ సభ్యులు ప్రశ్నించటంతో ఆ అర్చనలు రద్దు చేయాలన్న అధికారి మిన్నకుండిపోయారు. మరోవైపు దసరా ఉత్సవాల్లో అంతరాలయం టిక్కెట్ రూ.500లు కొనుగోలుచేసిన సాధారణ భక్తులకు రూ.300ల క్యూలో అనుమతించే విధంగా ప్రతిపాదన చేశారు. రూ.500ల టిక్కెట్ క్యూలో కేవలం వీవీఐపీలకు, వీఐపీలకు మాత్రమే అనుమతించాలని చేసిన ప్రతిపాదనపై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. రూ.300ల టిక్కెట్ రూ.500లకు పెంచే ప్రయత్నానికి చర్యలు తీసుకుంటున్నట్టు తెలిసింది. దసరా ఉత్సవాల్లో భక్తుల మనోభావాలు దెబ్బతినేలా సంబంధిత ఉన్నతాధికారుల ప్రతిపాదనలు ఉన్నాయని విమర్శలు వినపడుతున్నాయి. సమన్వయ కమిటీ మొదటి సమావేశంలోనే పలువురు అధికారులు వివాదాస్పద ప్రతిపాదనలు చేయటంతో దేవస్థానం అర్చకస్వాములు, ఉద్యోగులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. భక్తుల మనోభావాలు దెబ్బతినే విధంగా కాకుండా దసరా ఉత్సవాలలో భక్తులు అందరికీ అమ్మవారి దర్శనం సక్రమంగా జరిగేలా, ప్రత్యేక విశిష్ట పూజల్లో ఉభయదాతలు పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని దేవస్థానం ఉద్యోగులు, అర్చకస్వాములతో పాటు భక్తులు కోరుతున్నారు.



అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న ఈవో వీకే శీనానాయక్

దుర్గగుడిలో అభివృద్ధి పనులు వేగవంతం

- ఈవో వీకే శీనానాయక్

ఇంద్రకీలాద్రి, జూలై 29 (ఆంధ్రజ్యోతి) : దుర్గామల్లేశ్వర దేవస్థానంలో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఈవో వీకే శీనానాయక్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం నిర్మాణంలో ఉన్న పూజా మండపం, యాగశాల, కొత్త అన్నదాన భవనం, ప్రసాదం తయారీ పోటు తదితరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, రానున్న దసరా మహోత్సవాలకు నిర్మాణ పనులను పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అన్నదానం భవనం, ప్రసాదం తయారీ పోటు తదితరాలు దసరా మహోత్సవాలకు ఎంత మేరకు అందుబాటులోకి వస్తాయనే దానిపై సూచనలు చేశారు.



మహావస్త్ర సమర్పణకు చీరలు సిద్ధం చేస్తున్న మహిళలు

శ్రీరామపాదక్షేత్రంలో మహావస్త్ర సమర్పణ రేపు

- రికార్డు స్థాయిలో 2 వేల మీటర్ల వస్త్రాన్ని సమర్పించనున్న భక్తులు

అవనిగడ్డ, జూలై 29 (ఆంధ్రజ్యోతి): మహారాష్ట్రలో పుట్టి లక్షలాది ఎకరాల భూములను సస్యశ్యామలం చేస్తూ కోట్లాది మంది ఆకలి తీరుస్తున్న కృష్ణవేణి మాతకు నాగాయలంక శ్రీరామపాద క్షేత్రంలో మహావస్త్ర సమర్పణ నిర్వహించనున్నారు. పవిత్ర గంగానదికి ప్రతీ ఏటా సాంప్రదాయ బద్ధంగా చీరను సమర్పించే ఆచారం కొనసాగుతుండగా, అదే స్థాయిలో నాగాయలంక శ్రీరామపాదక్షేత్రంలోనూ కృష్ణవేణి మాతకు మహావస్త్ర సమర్పణ చేస్తున్నారు. దాదాపుగా 2 వేల మీటర్ల పొడవైన మహావస్త్రాన్ని కృష్ణా జిల్లా నాగాయలంక నుంచి బాపట్ల జిల్లా బొబ్బర్లంక కృష్ణాతీరం వరకు అలంకరించేందుకు శ్రీరామపాద క్షేత్రం కమిటీ ఏర్పాట్లు చేస్తున్నది.

దేశంలోనే అతి పెద్ద మహా వస్త్ర సమర్పణ

నాగాయలంక శ్రీరామపాదక్షేత్రంలో గురువారం నిర్వహించనున్న మహావస్త్ర సమర్పణ కార్యక్రమం దేశంలోనే అతిపెద్ద మహావస్త్ర సమర్పణ కార్యక్రమం అని నిర్వాహకులు చెబుతున్నారు. గంగానదికి 400 మీటర్ల పొడవున ఉండే చీరలను మహావస్త్రంగా తయారు చేసి అలంకరిస్తారని, అదే ఇంతకాలం భారతదేశంలో ఒక నదికి సమర్పించే మహావస్త్ర సమర్పణ అని, అయితే నాగాయలంక శ్రీరామపాదక్షేత్రం నుంచి బాపట్ల జిల్లా బొబ్బర్లంక వరకు ఉన్న నదిని కప్పుతూ కృష్ణవేణి మాతకు 406 చీరలు కలిపి దాదాపు 2005 మీటర్ల పొడవైనా చీరను గురువారం అలంకరించనున్నారు. ఇందుకోసం ఇప్పటికే నిర్వాహకులు స్థానికుల నుంచి చీరలను తీసుకుని మహావస్త్రంగా మలచే పనిని దాదాపుగా పూర్తి చేశారు. మహావస్త్ర సమర్పణ అనంతరం చీరలను స్థానికంగా ఉన్న నిరుపేదలకు అందజేసేలా శ్రీరామపాదక్షేత్ర కమిటీ ఏర్పాట్లు చేసింది.

అంతర్‌జిల్లా దొంగల అరెస్టు

హనుమాన్‌జంక్షన్‌రూరల్, జూలై 29 (ఆంధ్రజ్యోతి) : ఇంటి ముందు ఉంచిన బైక్‌లు, ఇంటి తాళాలు పగలగొట్టి చోరీలు చేసే అంతర్‌జిల్లా దొంగలను వీరవల్లి పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నారు. ఈసందర్భంగా గన్నవరం డీఎస్పీ శ్రీనివాసరావు తెలిపిన వివరాల ప్రకారం.. కాకినాడ జిల్లా జగన్నాథపురానికి చెందిన దేవప్రకాష్, విజయవాడ విద్యాధరపురానికి చెందిన పెద్దప్రోలు అశోక్‌కుమార్, విజయవాడ అర్బన్ కుండల మార్కెట్‌కు చెందిన నాయిని ప్రభుకుమార్ అలియాస్ లక్కీ, గుంటూరు జిల్లా తాడేపల్లికి చెందిన వేము ప్రసన్నరాజు రాష్ట్రంలోని వివిధ పోలీస్‌స్టేషన్ల పరిధిలో చోరీలు చేశారని తెలిపారు. ఇటీవల తిప్పనగుంట గ్రామంలో పట్టపగలు ఇంటి తాళం పగలగొట్టి చోరీకి పాల్పడ్డారని వివరించారు. ఏ.సీతారాంపురం వద్ద జాతీయ రహదారిపై బండారుగూడెం వెళ్లే మార్గం వద్ద వీరవల్లి ఎస్ఐ శ్రీనివాస్ మంగళవారం ఉదయం వాహన తనిఖీలు చేస్తుండగా.. అనుమానాస్పదంగా తిరుగుతున్న నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. హనుమాన్‌జంక్షన్ సీఐ సత్యనారాయణ వారిని విచారించారు. తిప్పనగుంటలో చోరీ చేసిన రూ.57వేల నగదు, తాకట్టు పెట్టిన 16గ్రాముల బంగారు నగలను స్వాధీనం చేసుకుని, చోరీ సొత్తును, నిందితులను నూజివీడు కోర్టుకు తరలించినట్టు డీఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు.

కలిసే ముంచారు!

(5వ పేజీ తరువాయి)

అడ్డుపెట్టుకుని సాంబిరెడ్డి వ్యవసాయేతర భూమిని తన పేరుతో వ్యవసాయ భూమిగా మార్చుకున్నారు. రెవెన్యూ శాఖ నుంచి పాస్‌పుస్తకాలను కూడా పొందారు. ఏకంగా రిజిస్ట్రేషన్ కూడా చేయించేసుకున్నారు.

బాధితుల ఫిర్యాదుతో మరిన్ని విషయాలు వెలుగులోకి..

వీవీఆర్ హౌసింగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు అప్పుగా ఇచ్చిన మొత్తానికి వెంచర్‌ను ప్రైవేటు వ్యక్తులు తనఖా పెట్టుకున్నారు. వెంచర్ అంటే .. వ్యవసాయేతర భూమి. గతంలో వ్యవసాయభూమిగా ఉన్నప్పటికీ వెంచర్ కోసం ల్యాండ్ కన్వర్షన్ జరిగింది. వ్యవసాయేతర భూమిగా ఉన్న దానిని ప్రైవేటు వ్యక్తులు తమ పేరుతో రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. వ్యవసాయ భూములుగా రెవెన్యూ రికార్డులలోకి ఎక్కించుకోవటంతో పాటు ఏకంగా పాస్ పుస్తకాలను కూడా పొందారు. రెవెన్యూ అధికారుల సహకారంతో పట్టాదారు పాసుపుస్తకాలు తీసుకుని ఆయిల్‌పామ్ సాగు చేశారు. వెంచర్‌లో ప్లాట్లను కొనుగోలు చేసిన వారి పరిస్థితి ఏమిటన్నది వీవీఆర్ హౌసింగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ యాజమాన్యం కనీసంగా కూడా ఆలోచించలేదు. వందలాది మందికి ప్లాట్లను విక్రయించి వారి దగ్గర కోట్ల రూపాయలను వసూలు చేసిన వీవీఆర్ సంస్థ ఈ స్థలాన్ని ప్రైవేటు వ్యక్తులకు ఎలా బదిలీ చేసిందన్నది ప్రశ్నార్థకంగా ఉంది.

2010లో ల్యాండ్ కన్వర్షన్

అంపాపురం గ్రామంలోని సర్వే నెం. 201-1, 203-1, 210-2, 213-2లో వీవీఆర్ సంస్థ కొనుగోలు చేసిన సుమారు 44 ఎకరాల భూమిలో 33 ఎకరాలను వ్యవసాయేతర భూమిగా మార్చుకునేందుకు 2010లో గ్రామపంచాయతీకి దరఖాస్తు చేసుకుంది. గ్రామపంచాయతీకి రూ.1,29,472లను కట్టిన రసీదు నెం.12421 ద్వారా తదనంతరం ఆర్డీవో ద్వారా వ్యవసాయేతర భూమిగా మార్చుకున్నారు. ఇలా వ్యవసాయేతర భూమిగా నమోదైన భూమిలో 6.84 ఎకరాలను 2011, జూలై నెలలో భీమవరపు సాంబిరెడ్డి వ్యవసాయభూమిగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు. కానుమోలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ జరిగింది. వీవీఆర్ హౌసింగ్‌కు చెందిన పార్టనర్ కేఎస్ మూర్తి ద్వారా కంపెనీలో పెట్టుబడి పెట్టి ఈ భూమిని సాంబిరెడ్డి రాయించుకున్నట్టు తెలుస్తోంది. తదనంతరం కేఎస్ మూర్తి హఠాన్మరణాన్ని తనకు అనుకూలంగా మార్చుకుని వ్యవసాయేతర భూమి అయినా రిజిస్ట్రేషన్ శాఖ అధికారులకు డబ్బులు చెల్లించి, భూమి పత్రాలు ఇవ్వకుండానే తన కుటుంబ సభ్యుల పేర్లతో రిజిస్ట్రేషన్ చేయించాడని బాధితులు ఆరోపిస్తున్నారు. 2014లో అప్పటి తహసీల్దార్ నరసింహారావు, రెవెన్యూశాఖ అధికారులు ఇతనికి పట్టాదారు పాసుపుస్తకాలు కూడా మంజూరు చేశారని బాధితులు చెబుతున్నారు. అప్పట్లోనే తన కుటుంబసభ్యుల పేరుతో రిజిస్ట్రేషన్ చేసేందుకు ప్రయత్నించగా, 6.84 ఎకరాల వ్యవసాయ భూమి కాస్తా 16,505 గజాలుగా నమోదైంది. ఇంత సొమ్ము ఎక్కడిదంటూ ఆదాయ పన్నుశాఖ నుంచి తాఖీదులందుకున్న సాంబిరెడ్డి తనకున్న పలుకుబడిని ఉపయోగించి తప్పించుకున్నాడని తెలిసింది. వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత అప్పటి రెవెన్యూ అధికారుల సహకారంతో పట్టాదారు పాసుపుస్తకాల ఆధారంగా భూమిని స్వాధీనం చేసుకుని, పామాయిల్ సాగు చేసినట్టు బాధితుడు రఘువీర్‌శర్మ వివరించారు.

రెవెన్యూ బరితెగింపు!

(5వ పేజీ తరువాయి)

ల్యాండ్ కన్వర్షన్ ఫైల్ పెండింగ్‌లో ఉంది.

కలెక్టర్ దిశానిర్దేశం చేసినా మారని తీరు!

ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో పరిశ్రమల ప్రోత్సాహకానికి ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ ఓ వైపు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇటీవలే పరిశ్రమ లశాఖతో పాటు అన్ని శాఖల అధికారులతో ఆయన సమీక్ష చేశారు. పరిశ్రమలకు అనుమతుల విషయంలో అన్ని శాఖలు సమన్వయం చేసుకుని త్వరితగతిన ఇవ్వాలని నిర్దేశించారు. ఇది జరిగి కొద్ది రోజులే అయినా రెవెన్యూ అధికారులలో మార్పు కనిపించటం లేదు. అవినీతి వాసనలను వదులుకోని రెవెన్యూ అధికారులు ల్యాండ్ కన్వర్షన్ల విషయంలో పారిశ్రామికవేత్తలను ముప్పతిప్పలు పెట్టి మూడు చెరువుల నీరు తాగిస్తున్నారు. ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లినా ఎవ్వరికైనా చెప్పుకోండి మా రేటు ఇంతే అనే ధోరణితో వ్యవహరిస్తున్నారు.

ఉమ్మడి జిల్లాలో వెయ్యి కోట్లలో పరిశ్రమలు

పారామౌంట్ సంస్థ ఉమ్మడి జిల్లాలో దాదాపుగా రూ.1000 కోట్ల వ్యయంతో పరిశ్రమలను స్థాపించింది. ఈ సంస్థ ఐరన్ గడ్డర్లు, బ్యారికేడ్లు, ఐరన్ షీట్స్ వంటి ఉత్పత్తులను తయారు చేస్తుంది. ప్రస్తుతం ఐరన్ స్ట్రక్చర్‌తో భవనాలు నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. ఇలాంటి భవనాలకు అవసరమైన సామగ్రిని ఈ సంస్థ అందిస్తుంది. పెనుగంచిప్రోలులో పరిశ్రమ విస్తరణ కోసం ఇటీవల ఎనిమిది ఎకరాలను ఆ సంస్థ కొనుగోలు చేసింది. ఆ భూమిలో పెయింటింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. పెయింటింగ్ యూనిట్ స్థానికంగా లేకపోవటం వల్ల వీటిని బయట ప్రాంతానికి తీసుకువెళ్లి పెయింటింగ్ చేయిస్తున్నారు. స్థానికంగానే పెయింటింగ్ యూనిట్ ఏర్పాటు ద్వారా బయటకు తీసుకు వెళ్లే బాధ తప్పుతుందని పారామౌంట్ యాజమాన్యం భావించింది. ఈ పెయింటింగ్ యూనిట్ ద్వారా స్థానికంగా చాలా మందికి ఉద్యోగావకాశాలు కూడా వస్తాయి. ప్రభుత్వానికి ఆదాయం కూడా లభిస్తుంది. కొనుగోలు చేసిన భూమి సక్రమమే. నిబంధనలకు అనుగుణంగానే ఆ భూములకు రిజిస్ట్రేషన్ జరిగింది. నిబంధనల మేరకు యూనిట్ కడుతున్నారు కాబట్టి ల్యాండ్ కన్వర్షన్ కోసం దరఖాస్తు చేసుకుంటే .. లంచం ఎందుకు కట్టాలో అర్థం కాక ఈ అంశాన్ని పారామౌంట్ యాజమాన్యం తల పట్టుకుంది. స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య దృష్టికి తీసుకువెళ్లింది. జరిగిన వ్యవహారాన్ని పరిశీలించిన తర్వాత రెవెన్యూ అధికారులను ఎమ్మెల్యే తాతయ్య మందలించారు. తర్వాత వెళ్లి రెవెన్యూ అధికారులను కలవమని చెప్పి పంపారు. తీరా రెవెన్యూ అధికారుల దగ్గరకు వెళితే .. డబ్బులు చెల్లించాల్సిందేనని డిమాండ్ చేయటంతో బిత్తరపోయారు. దీంతో పారామౌంట్ యాజమాన్యం తాత్కాలికంగా పెయింటింగ్ యూనిట్ విస్తరణ పనులకు బ్రేక్ వేసింది.

పీ4లో ప్రభుత్వానికి బాసటగా నిలిచిన సంస్థకు ఇబ్బందులు

ఎన్టీఆర్ జిల్లాలో ముఖ్యమంత్రి చంద్రబాబు క్షేత్ర స్థాయిలో పీ4 తొలి సభను నిర్వహించారు. ఈ సందర్భంగా బంగారు కుటుంబాలను ఆదుకునేందుకు పారామౌంట్ యాజమాన్యం ఎంతో పెద్ద మనసు చూపింది. ఇప్పటి వరకు ఏ పారిశ్రామిక సంస్థ కూడా చేయని విధంగా మొత్తం 27 బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవటం జరిగింది. ఆర్థికంగా, విద్యా, వైద్య పరంగా ఆ కుటుంబాల బాధ్యతలను తీసుకున్న పారామౌంట్ యాజమాన్యాన్ని చంద్రబాబు అభినందించారు.

పాఠశాల స్థలం కబ్జా!

(5వ పేజీ తరువాయి)

ఈ స్థలంపై కన్నేసి ఇక్కడ కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేయాలనే ప్రతిపాదనను తెరపైకి తెచ్చారు. అనుకున్నదే తడవుగా గత నెల 8వ తేదీన పాఠశాల భవనాన్ని యంత్రాల ద్వారా కూల్చడం ప్రారంభించారు. దీంతో సీబీసీఎన్‌సీ ప్రతినిధులు, గ్రామస్థులు కూచిపూడి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు వచ్చేలోగానే భవనాన్ని కూలగొట్టేశారు. ఈ అంశం వివాదంగా మారడంతో పాఠశాల స్థలం ఎవరిపేరున ఉందనే విషయంపై సీబీసీఎన్‌సీ ప్రతినిధులు, గ్రామస్థులు ఆరా తీస్తే పాఠశాల స్థలం గత ఎమ్మెల్యే అనుచరుడి పేరున రెవెన్యూ రికార్డుల్లో నమోదై ఉన్నట్లు చూసి ఖంగుతిన్నారు. పాఠశాలకు చెందిన స్థలాన్ని వేరే వ్యక్తి పేరున ఎలా మార్చుచేస్తారని గ్రామస్థులు అధికారులను ప్రశ్నించినా పట్టించుకోలేదు. దీంతో పాఠశాల స్థలం ఆక్రమణ విషయంపై పోలీసులు, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఇరువర్గాలను పిలిచిన అధికారులు వివాదంలో ఉన్న స్థలంలోకి ఎవ్వరూ వెళ్లవద్దని సర్దిచెప్పారు. అయితే ఈ స్థలం వివాదంలో పూర్తిస్థాయి విచారణ చేయకుండా పోలీస్, రెవెన్యూ అధికారులు పాఠశాల స్థలాన్ని ఆక్రమించేవారికి అనుకూలంగా వ్యవహరించారని సీబీసీఎన్‌సీ ప్రతినిధులు కలెక్టర్‌కు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.



గొల్లపూడిలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కరపత్రాలను పంపిణీ చేస్తున్న హోంమంత్రి అనిత, ఎమ్మెల్యే వసంత

కూటమి ప్రభుత్వంలో ప్రజలకు జవాబుదారీతనం పాలన

- హోంమంత్రి వంగలపూడి అనిత

గొల్లపూడి, జూలై 29 (ఆంధ్రజ్యోతి) : ప్రజలకు జవాబుదారీతనంతో కూడిన పాలనను కూటమి ప్రభుత్వం అందిస్తున్నదని హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. విజయవాడ రూరల్ మండలం గొల్లపూడి గ్రామంలో 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమాన్ని మంగళవారం సాయంత్రం నిర్వహించారు. కార్యక్రమంలో మంత్రి అనిత, మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను పంపిణీ చేసి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని వివరించారు. లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అడిగి తెలుసుకున్నారు. స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ విజయవంతం చేయడంలో పారిశుధ్య కార్మికుల పాత్ర కీలకమన్నారు. ముస్లిం సోదరీమణుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేయనున్నట్టు వెల్లడించారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ నర్రా వాసు, టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శులు బొమ్మసాని సుబ్బారావు, జంపాల సీతారామయ్య, మైలవరం జనసేన పార్టీ ఇన్‌చార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), గ్రామ అధ్యక్షులు నూతులపాటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల కోడ్ ఉల్లంఘన కేసులో తలశిల, లేళ్లపై తదుపరి చర్యలు నిలుపుదల

అమరావతి, జూలై 29(ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్సీ ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘించిన కేసులో వైసీపీ ఎమ్మెల్సీలు తలశిల రఘురాం, లేళ్ల అప్పిరెడ్డి తదుపరి చర్యలను అన్నింటినీ హైకోర్టు నిలుపుదల చేసింది. కేసు విచారణను నెలరోజులకు వాయిదా వేసింది. ఈ మేరకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వై.లక్ష్మణరావు మంగళవారం ఉత్తర్వులు ఇచ్చారు. మాజీ సీఎం జగన్ గుంటూరు మిర్చియార్డ్ పర్యటన సందర్భంగా ఎన్నికల నియమావళి ఉల్లంఘించారని పేర్కొంటూ ఎన్నికల అధికారి ఫిర్యాదు ఆధారంగా నల్లపాడు పోలీసులు నమోదు చేసిన కేసును కొట్టివేయాలని కోరుతూ తలశిల రఘురాం, లేళ్ల అప్పిరెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈవ్యాజ్యం మంగళవారం విచారణకు రాగా పిటిషనర్ల తరఫున న్యాయవాది వై.నాగిరెడ్డి వాదనలు వినిపిస్తూ.. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘించిన సందర్భంలో ఎన్నికల అధికారి నేరుగా ఫిర్యాదు చేయడానికి వీల్లేదన్నారు. పోలీసులు నమోదు చేసిన కేసు చెల్లుబాటు కాదన్నారు. అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ నీలోత్పల్ వాదనలు వినిపిస్తూ.. ఎన్నికల కోడ్ అమల్లో ఉందన్నారు. ముందస్తు ఎలాంటి అనుమతి తీసుకోకుండా పర్యటన చేపట్టారన్నారు. ఇరువైపుల వాదనలు పరిగణనలోకి తీసుకున్న న్యాయమూర్తి కోడ్ ఉల్లంఘనపై ఫిర్యాదు విషయంలో పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనతో ప్రాథమికంగా ఏకీభవించారు. కేసు ఆధారంగా తదుపరి చర్యలు నిలుపుదల చేశారు.

వ్యాధులు కబళిస్తున్నాయ్..

- కుమార్తెకు లుకేమియా.. తండ్రికి కిడ్నీ వ్యాధి
- క్యాన్సర్‌తో పోరాడి కన్నుమూసిన కుమార్తె
- వైద్యం కోసం ఉన్నదంతా ఊడ్చిపెట్టారు..
- కిడ్నీలు ఫెయిలై మంచం పట్టిన తండ్రి
- వైద్యం చేయించలేని నిస్సహాయ స్థితిలో భార్య, కుమారుడు
- దాతల సాయం కోసం ఎదురుచూపు

ఆనందంగా సాగిపోతున్న ఆ కుటుంబంపై విధి పగ పట్టింది. అనారోగ్య సమస్యలు చుట్టుముట్టాయి. కుమార్తెకు క్యాన్సర్ వ్యాధితో ఉన్నదంతా ఊడ్చిపెట్టి వైద్యం చేయించినా ప్రయోజనం లేకపోయింది. ఆ బాధ నుంచి తేరుకోకముందే ఇంటి యజమానికి రెండు కిడ్నీలు ఫెయిలై మంచానికే పరిమితమయ్యాడు. వైద్యం చేయించే ఆర్థిక స్థోమత లేక కుటుంబసభ్యులు విలవిల్లాడుతున్నారు. ఉన్నదంతా కుమార్తె వైద్యానికి ఖర్చుచేశామని, ఇప్పుడు ఎక్కడి నుంచి తేవాలంటూ కన్నీరుమున్నీరవుతున్నారు. దాతల కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు.



రెండు కిడ్నీలు ఫెయిలై మంచానికే పరిమితమైన కొర్లగంటి లక్ష్మీప్రసాద్

(ఆంధ్రజ్యోతి-పాతరాజరాజేశ్వరి పేట) : విజయవాడ నగరం 34వ డివిజన్ కేదారేశ్వరపేట, మసీదు సెంటర్, నాలుగో లైన్‌లో నివాసం ఉంటున్న కొర్లగంటి లక్ష్మీప్రసాద్ (50) ఓ ప్రైవేటు కంపెనీలో రికవరీ ఏజెంట్‌గా పనిచేసేవారు. ఆయన భార్య స్వప్న గృహిణి. వీరికి కొడుకు వరుణ్ కుమార్, కుమార్తె దేవి అమృత. నగరంలోని ఓ కళాశాలలో దేవి అమృత బి.టెక్ చదువుతుండగా.. అకస్మాత్తుగా క్యాన్సర్‌కు గురికావడంతో సుమారు రూ.35 లక్షల వరకు ఖర్చుపెట్టి చికిత్స అందించారు. అయినా ప్రయోజనం లేకపోవడంతో ఈ నెల 10న దేవి అమృత (22) మృతి చెందింది. కుమార్తెకు చికిత్స సమయంలోనే లక్ష్మీప్రసాద్ 2024, డిసెంబర్‌లో తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. రెండు కిడ్నీలు ఫెయిల్ అయినట్టు వైద్యులు పేర్కొన్నారు. ఈ ఏడాది మే నెల నుంచి లక్ష్మీప్రసాద్‌కు వారంలో రెండుసార్లు డయాలసిస్ చేస్తున్నారు. ఆరోగ్యశ్రీలో డయాలసిస్‌ను చేయిస్తున్నా ఆస్పత్రికి వెళ్లడానికి అంబులెన్స్, డయాలసిస్ కిట్‌లకు కలిపి మొత్తంగా ప్రతిసారి రూ.6,400 ఖర్చు అవుతుంది. వారానికి రెండు సార్లు చొప్పున నెలకు రూ.51,200 ఖర్చు చేయాల్సి వస్తున్నది. దీనికి తోడు రూ.5000 మందులకు ఖర్చు అవుతోంది.

కుమార్తె మృతితో చితికిపోయిన కుటుంబం లక్ష్మీప్రసాద్‌కు వైద్యం చేయించలేక ఆయన భార్య స్వప్న, కొడుకు వరుణ్ కుమార్‌లు తీవ్ర వేదన చెందుతున్నారు. ఉన్నదంతా దేవి అమృత వైద్యానికే ఖర్చయిపోవడంతో ఆ కుటుంబం తల్లడిల్లిపోతోంది. దాతల కోసం ఎదురుచూస్తోంది. దాతలు సహకరించి ఆదుకోవాలని కుటుంబసభ్యులు ప్రాధేయపడుతున్నారు. సాయం చేయాలనుకున్నవారు ఫోన్ పే-9515823254 (కొర్లగంటి వరుణ్ కుమార్)కు గానీ, ఇండస్‌ఇండ్ బ్యాంక్, ఎకౌంట్ నెంబర్-159515823254, ఐఎఫ్ఎస్‌సి కోడ్-ఐఎన్‌డిబి 0000823గానీ ఆర్థిక సాయం చేయాలని కోరారు.

బ్రాయిలర్ ధరలు



అమరావతి (రూ.లలో)

బ్రాయిలర్ బర్డ్	115, 124, 135
చికెన్ విత్ స్కిన్	220
చికెన్ స్కిన్‌లెస్	230

నెక్ కోడిగుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ. 475

స్వేచ్ఛాయుతంగా విద్యను అభ్యసించాలి

కానూరు, జూలై 29 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు విద్యను స్వేచ్ఛాయుతంగా అభ్యసించే లక్ష్యమే జాతీయ విద్యావిధానం ధ్యేయమని ఏపీ విట్ ప్రతినిధి ప్రొఫెసర్ ఈ. శ్రీనివాసరెడ్డి చెప్పారు. కానూరులోని సిద్ధార్థ డీమ్డ్ యూనివర్సిటీలో మంగళవారం జాతీయ విద్యా విధానం అనే అంశంపై గణిత విభాగం, ఇన్నోవేషన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన అతిథి ఉపన్యాసం చేశారు. విద్యను స్వేచ్ఛగా అభ్యసించాలే తప్ప ఎటువంటి బలవంతం ఉండ కూడదన్నారు. మనిషి ఎంత ఎత్తుకు ఎదిగినా తల్లిదండ్రులు, గురు వులు, సమాజాన్ని గౌరవించాలని శ్రీనివాసరెడ్డి కోరారు. భారతీయ విద్యా విధానంలో ఆది నుంచి ఆధునిక పరిస్థితుల వరకు జరిగిన పరిణామాలను, ప్రస్తుత సమాజ అవసరాలు, జాతీయ విద్యా విధానం ఆవశ్యతను ఆయన విద్యార్థులకు వివరించారు.

అభివృద్ధి, సంక్షేమానికి చిరునామా టీడీపీ

నాగవరప్పాడు, ఉంగుటూరులో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు



ఉంగుటూరులో యార్లగడ్డకు పూలకిరీటం, దండలతో ఘనస్వాగతం పలుకుతున్న కార్యకర్తలు

ఉంగుటూరు, జూలై 29 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలకు టీడీపీ చిరునామాగా మారిందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. మండలంలోని నాగవరప్పాడు, ఉంగుటూరు గ్రామాల్లో మంగళవారం సాయంత్రం జరిగిన సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా యార్లగడ్డకు పూలదండలు, పూలకిరీటం, హారతులతో అభిమానులు, మహిళలు ఘనస్వాగతం పలికారు. గత 14నెలలకాలంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఎమ్మెల్యే వెంకట్రావు ఆయా గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజాసమస్యలు తెలుసుకుని వాటిని నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్‌సిలిండర్లు, తల్లికి వందనం పథకాలు పకడ్బందీగా అమలుచేసిందన్నారు. ఆగస్టు నెలనుంచి రాష్ట్రంలోని మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణసౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. కుల,మత,రాజకీయాల కతీతంగా రాష్ట్రంలోని అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమపథకాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్ష, కార్యదర్శులు కొలుసు రవీంద్రబాబు, కుందేటి చంద్రశేఖర్, గ్రామపార్టీ అధ్యక్షులు సాల్మన్, క్లస్టర్ ఇన్‌చార్జి ఆరికట్ల రవికుమార్, నాయకులు ఆరుమళ్ల వెంకటకృష్ణారెడ్డి, ఆళ్ల హనోక్, కాటూరి వరప్రసాద్, అమర్తల సోమేశ్వరరావు, తోట నాగభూషణం, మరడా పాపారావు, ఈలప్రోలు శ్రీనివాసరావు, పొట్లూరి రామ్‌కుమార్, అడుసుమిల్లి రాధాకృష్ణ, సూరపనేని కృష్ణబాబు, వీరపనేని ప్రసాద్, ఈడ్పుగంటి కృష్ణమూర్తి, రెడ్డి భాస్కర్, గొట్టుముక్కల కృష్ణయ్య, యార్లగడ్డ విజయ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి ఎల్‌వోసీలు అందజేత

ప్రసాదంపాడు : ముఖ్యమంత్రి సహాయ నిధి రూ.2.50 లక్షల ఎల్‌వోసీలను రోగి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు అందజేశారు. మంగళవారం విజయవాడ క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని పలువురు రోగి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. రోగుల ఆరోగ్యప రిస్థితిపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి సహాయనిధి ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు. రాష్ట్రంలోనే అత్యధికంగా ముఖ్యమంత్రి సహాయనిధిని గన్నవరం నియోజక వర్గానికే కేటాయిస్తున్నట్లు వెల్లడించారు.

శ్రీకృష్ణ ఆలయ ప్రతిష్ఠ 6న

గన్నవరం, జూలై 29 (ఆంధ్రజ్యోతి) : స్థానిక యాదవుల రామాలయం ఆవరణలో నూతనంగా నిర్మించిన శ్రీకృష్ణ ఆలయ ప్రతిష్ఠ మహోత్సవం ఆగస్టు 6న నిర్వహించనున్నట్లు యాదవ సంఘం సభ్యులు మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఆగస్టు 4 నుంచి విశేషపూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 6న శాంతి కల్యాణం అనంతరం నీరాజన మంత్రపుష్పం, కంకణ విమోచన, మధ్యాహ్నం అన్నసమారాధన నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఘనంగా నాగపంచమి

హనుమాన్‌జంక్షన్, జూలై 29 (ఆంధ్రజ్యోతి) : స్థానిక నూజివీడు రోడ్డులోని శ్రీలక్ష్మీ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో మంగళవారం నాగపంచమి సందర్భంగా ప్రత్యేక పూజలు అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు చక్రావధానుల సీతారామాచార్యులు వెంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజా కార్యక్రమాలతో పాటు గరుడ ఆళ్వారు స్వామికి పంచామృతాభిషేకం నిర్వహించారు. ఆలయ ట్రస్టీ కాకాని అరుణ, పలువురు భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



మంటలు ఆర్పుతున్న ఫైర్ సిబ్బంది

గడ్డివాము దగ్ధం

హనుమాన్‌జంక్షన్‌రూరల్, జూలై 29(ఆంధ్రజ్యోతి) : దంటగుంట్లలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో మంగళవారం 12ఎకరాల గడ్డివాము దగ్ధమైంది. ఏనాతల అప్పారావు అనే రైతు గడ్డివాము మంగళవారం ఉదయం 11గంటల సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల ఒక్కసారిగా పొగలు వ్యాపించి మంటలు చెలరేగాయి. మంటలు గమనించిన గ్రామస్తులు హనుమాన్‌జంక్షన్ ఫైర్ స్టేషన్‌కు సమాచారం అందించారు. ఫైర్ సిబ్బంది మంటలను అదుపు చేశారు. అగ్నిప్రమాదంలో రూ. 50వేల ఆస్తినష్టంగా అంచనా వేసినట్లు ఫైర్ ఆఫీసర్ అమరేశ్వరరావు వివరించారు.

చెత్త బుట్టల పంపిణీ

హనుమాన్‌జంక్షన్, జూలై 29 (ఆంధ్రజ్యోతి) : పరిసరాల పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా గుర్తించినపుడే కాలుష్య రహిత సమాజాన్ని నిర్మించగలమని మానవత సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు మారుబోయిన కోటేశ్వరరావు అన్నారు. స్థానిక ఏలూరు రోడ్డులోని ఆశాజ్యోతి మానసిక దివ్యాంగుల ఆశ్రమ పాఠశాలకు మంగళవారం మానవత జంక్షన్ శాఖ నిర్వాహకులు ప్లాస్టిక్ చెత్త బుట్టలను బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంస్థ నిర్వాహకులు జేవీవీ సత్యనారాయణ, నారగాని కొండలరావు, చెక్కా సుబ్బారావు, పాఠశాల నిర్వాహకుడు మరీదు వెంకట స్వామి పాల్గొన్నారు.

జీవన ఎరువులపై అవగాహన

పెనమలూరు, జూలై 29 (ఆంధ్రజ్యోతి) : మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో చోడవరంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి హాజరయిన జిల్లా వనరుల కేంద్రం డీడీఏ జ్యోతిరమణి, మండల ఏవో శైలజలు రైతులతో మాట్లాడుతూ మండలంలో వరి, పసుపు పంటలు సాగు చేస్తున్న రైతులందరూ తప్పనిసరిగా ప్రధానమంత్రి ఫసల్‌బీమా యోజన కింద తమ వివరాలను నమోదు చేసుకోవాలని కోరారు. జీవన ఎరువులు, నానో ఎరువుల ఉపయోగాల పట్ల రైతులకు అవగాహన కల్పించారు. వీఏఏ పావని పాల్గొన్నారు.

పందెం రాయుళ్ల అరెస్టు

గన్నవరం, జూలై 29 (ఆంధ్రజ్యోతి): మర్లపాలెం రైల్వే గేటు సమీపంలో కోడి పందేల శిబిరంపై పోలీసులు దాడి చేశారు. మంగళవారం మధ్యాహ్నం కోడి పందేలు వేస్తున్నారని సమాచారం రావడంతో ట్రైనీ ఎస్సై సుభాషిణి సిబ్బందితో కలసి వెళ్లారు. 8 మంది పందెం రాయుళ్లను, రూ.3600 నగదు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసినట్లు చెప్పారు.



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో శేషగిరిరావు

పీ 4పై సమీక్ష

ఉయ్యూరు, జూలై 29 (ఆంధ్రజ్యోతి): పీ4 అంటే కేవలం ఆర్థికసాయం మాత్రమే కాదని, దత్తత కుటుంబాకు సలహాలు సూచనలతో ప్రోత్సహించేలా ఉండవచ్చని ఎంపీడీవో శేషగిరిరావు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగవారం పీ4 మార్గదర్శి-బంగారు కుటుంబంపై గ్రామ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామాల వారిగా ఇప్పటికే దత్తత తీసుకున్న కుటుంబాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. గామంలో ఉన్న ఉన్నత కుటుంబాల వారు పెద్ద మనస్సుతో ముందుకు వచ్చి కుటుంబనాలను దత్తత తీసుకోవాలన్నారు. అసిస్టెంట్ ఎంపీడీవో కోటేశ్వరరావు పలు సూచనలు చేశారు.

విద్యార్థులు గ్లోబల్ లీడర్లుగా ఎదగాలి



పీఎంశ్రీ పాఠశాలలను జాతికి అంకితం చేస్తూ శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బోడె ప్రసాద్

పెనమలూరు, జూలై29 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు పాఠశాలల్లో కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని గ్లోబల్ లీడర్లుగా ఎదగాలని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ విద్యార్థులకు సూచించారు. మంగళవారం పెనమలూరు ఉన్నత పాఠశాలలో 5వ జాతీయ విద్యా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అనంతరం పీఎంశ్రీ పాఠశాలలను జాతికి అంకితం చేస్తూ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర సీమాట్ డైరెక్టర్ వీఎన్ మస్తానయ్య, డీఈఓ వీవీజే రామారావు, ఏపీసీ కుముదిని, ఎంఈఓలు శేషగిరిరావు, కనకమహాలక్ష్మి, హెచ్‌ఎం సుధారాణి, పేరెంట్స్ కమిటీ చైర్మన్ ఖైరంబీ, గ్రామ ప్రముఖులు మారుపూడి ధనకోటేశ్వరరావు, కోయ ఆనంద్‌ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గుర్రపు డెక్కతో సాగునీటికి అడ్డంకులు



ఏలూరు కాలువలో కాకులపాడు చానల్‌ను మూసివేసిన గుర్రపుడెక్క

హనుమాన్‌జంక్షన్‌రూరల్, జూలై 29 (ఆంధ్రజ్యోతి) : ఏలూరు కాలువ నిర్వహణ పనులు సరిగా నిర్వహించక పోవడంతో ఎక్కడినుండో వచ్చిన గుర్రపు డెక్క చిన్నపాటి సాగునీటి కాలువల్లో చేరి అడ్డంకులు కలిగిస్తోంది. ఏలూరు కాలువకు, కాకులపాడు ఛానల్ లాంటి చిన్నపాటి కాలువలకు నిర్వహణ పను లు నిర్వహించినా ఎక్కడినుండో కొట్టుకు వచ్చిన గుర్రపుడెక్క సాగునీటి పారుదలకు అడ్డంకులు సృష్టిస్తోందని మంగళవారం రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాకులపాడు ఛానల్, పెరికీడు ఛానల్‌లో సాగునీటి విడుదలకు ముందే పూడికతీసి సిద్ధం చేశారు. ఈ కాలువ ద్వారా దంట గుంట్ల, రంగయ్యప్పారావుపేట, కానుమోలు గ్రామాల్లో వేలాది ఎకరాలు సాగవుతున్నాయని రైతులు తెలిపారు.

అభయాంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు



హనుమాన్‌జంక్షన్, జూలై 29 (ఆంధ్రజ్యోతి) : స్థానిక అభయాంజనేయ స్వామి దేవస్థానంలో మంగళవారం స్వామిని దర్శించుకోవడానికి అధిక సంఖ్యలో భక్తులు క్యూ కట్టారు. స్వామి వారికి ప్రీతి పాత్రమైన మంగళవారంతో పాటు శ్రావణమాసం మొదటి మంగళవారం కావడంతో భక్తుల సందడి కనిపించింది. ఆలయ అర్చకులు మారేపల్లి సీతారామానుజాచార్యులు స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి అలంకరించారు. దేవస్థానంలో ప్రతి మంగళవారం నిర్వహిస్తున్న అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో ఎన్నార్ఐ పి.సందీప్ కుటుంబ సభ్యులు 200 మంది భక్తులకు అన్నదానం చేశారు. ఈవో తారకేశ్వరరావు, గ్రామ పెద్దలు వేమూరి శ్రీనివాసరావు, వడ్డి వాసవీ, గరికపాటి నాగేశ్వరరావు తదితరులు పర్యవేక్షించారు.

దేవస్థానం దుకాణాలకు అద్దె వేలం పాట..

దేవస్థానం అధీనంలోని యనమదల రామస్వామి సత్రం ఆవరణలో నూత నంగా నిర్మించిన మూడు దుకాణాలను మూడేళ్ల కాలపరిమితిలో అద్దెకు ఇచ్చేం దుకు ఈవో తారకేశ్వరరావు మంగళవారం వేలం పాట నిర్వహించారు. ఈ వేలం పాట గ్రామ కూటమి నాయకుల కనుసన్నలలోనే జరగడం విశేషం.



జేఆర్‌డీ టాటా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న బాబ్జీ

కానూరులో జేఆర్‌డీ టాటా జయంతి

కానూరు, జూలై 29 (ఆంధ్రజ్యోతి): భారతరత్న జేఆర్‌డీ టాటా 121వ జయంతి మంగళవారం కానూరులోని జేఆర్‌డీ టాటా ఇండస్ట్రియల్ ఎస్టేట్ జేఆర్‌డీ టాటా ఐలా కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జేఆర్‌డీ టాటా చిత్రపటానికి ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ కె. బాబ్జీ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా జేఆర్‌డీ టాటా సెంట్రల్ ఆర్కైవ్స్, అలకనంద ప్రచురణ సంస్థ సహకారంతో ప్రచురించిన జేడీఆర్ టాటా జీవిత చరిత్ర తెలుగు అనువాద పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్ర మంలో ది విజయవాడ ఇండస్ట్రియల్ ఎస్టేట్ మ్యానుఫ్యాక్చర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బీవీఎస్‌టీ సాయి, అశోక్ బుక్స్ అధినేత డి. అశోక్‌కుమార్ అతిథులుగా పాల్గొని పుస్తకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో జేఆర్‌డీ టాటా ఐలా అధ్యక్ష, కార్యదర్శులు వినోద్‌బాబు, టి. శ్రీనివాసరావు, రమేష్‌బాబు, శ్రీరామప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి



ఉంగుటూరు, జూలై 29 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం మంజూరు చేసిన పేదల నివేశనాస్థలాల్లో అసంపూర్తిగా వున్న ఇళ్ల నిర్మాణాల ప్రక్రియను వేగవంతం చేసేలా లబ్ధిదారులను ప్రోత్సహించాలని జిల్లా హౌసింగ్ అధికారి జి.పోతురాజు అధికారులు, సిబ్బందికి సూచించారు. ఉంగుటూరు మండలపరిషత్ కార్యాలయ ఆవరణలోని స్త్రీశక్తిభవనం మీటింగ్ హాలులో మంగళవారం ఇళ్ల నిర్మాణం-పురోగతిపై ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, హౌసింగ్ సిబ్బందితో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా హౌసింగ్ ప్రోగ్రెస్‌కు సంబంధించిన పలు అంశాలపై సిబ్బందికి దిశా-నిర్దేశం చేశారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో ఇ.సత్యకుమార్, హౌసింగ్ డీఈఈ రమేష్‌బాబు, ఈఈలు శివప్రసాద్, వెంకట్రావు, వర్క్ ఇన్‌స్పెక్టర్లు శేఖర్, కృష్ణ, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, హౌసింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇరు వర్గాల పరస్పర దాడులు - కేసు నమోదు

పెనమలూరు, జూలై29 (ఆంధ్రజ్యోతి) : పెదపులిపాక కరకట్ట ప్రాంతంలోని శ్రీనగర్‌లో ఇరువర్గాలు పరస్పరం ఒక వర్గంపై మరో వర్గం దాడులు చేసుకొని పోలీసులకు ఫిర్యాదులు చేసుకోగా పోలీసులు కేసులు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. శ్రీనగర్‌కు చెందిన మేకా సుబ్బారావు, బీ రాజేష్‌లకు గతంలో పాత గొడవలుండగా ఒక కేసు నమోదయి ఉంది. ఈ క్రమంలో ఈ నెల 23న రాత్రి 9గంటల సమయంలో రోడ్డు మీద సుబ్బారావు నడిచి వస్తుండగా రాజేష్ తన పల్సర్ బైకుతో గుద్దడంతో బలమయిన గాయాలయ్యాయని, తన కేకలు గమనించి సుబ్బారావు కుమార్తె దివ్యశ్రీ రాగా మరో ఇద్దరు వ్యక్తులతో కలిసి రాజేష్ ఆమెను కూడా తీవ్రంగా కొట్టి రాళ్లపై పడేశారని సుబ్బారావు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేశారు. ఇదిలా ఉండగా అదే రోజు రాజేష్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో..తాను బైక్‌పై వస్తుండగా తన బైక్ స్కిడ్ అయి సుబ్బారావుకు తగిలిందని, తాను సుబ్బారావుకు సారీ చెప్పి వెళుతుండగా సుబ్బారావు, అతని భార్య స్వాతి, వారి పిల్లలు జస్వంత్, దివ్యశ్రీలు తనపై కాళ్లతో చేతులతో దాడి చేశారని పేర్కొన్నాడు. పోలీసులు ఇరు వర్గాలపై కేసులు నమోదు చేశారు.

కాల్వకట్ట వాసుల సమస్యలు పరిష్కరించాలి

అధికారులకు ఎమ్మెల్యే బోడె ప్రసాద్ ఆదేశాలు





సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బోడె ప్రసాద్.. నాగన్నగూడెంలో వైవీబీ

పెనమలూరు, జూలై 29 (ఆంధ్రజ్యోతి) : నియోజకవర్గంలోని కాల్వ కట్టలపై నివసించే ప్రజల ఇబ్బందులను సత్వరమే గుర్తించి వాటిని వీలయినంత త్వరగా పరిష్కరించాలని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం మునిసిపాలిటీలోని యనమలకుదురు 23వ డివిజన్ నిమ్రా కాలనీ రోడ్డు నుంచి ఇందిరానగర్-2 కాల్వకట్ట వరకు సాగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల సమస్యలను అడిగి తెలుసుకొని వారితో మాట్లాడారు. ఏడాది పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని వివరించే కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ కూటమి నేతలు అనుమోలు ప్రభాకరరావు, డివిజన్ అధ్యక్షులు భరద్వాజ్, యార్లగడ్డ సుచిత్ర, మల్లంపాటి విజయలక్ష్మి, అనంతనేని ఆజాద్, పాదాల ప్రభాకరరావు, దోనేపూడి రవికిరణ్, తమ్ము అశోక్ చక్రవర్తి పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

ఉయ్యూరు : సంక్షేమ పథకాల అమలులో వివక్షత లేకుండా అర్హులందరికి కూటమి ప్రభుత్వం అందజేస్తుందని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వైవీబీ రాజేంద్ర ప్రసాద్ అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మంగళవారం నాగన్న గూడెం, ఎగినపాడులో పర్యటించి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు వివరించి సమస్యలు తెలుసుకున్నారు. పార్టీ నాయకుడు గుర్నాధరావు, పీఏసీఎస్ చైర్‌పర్సన్ కూనపరెడ్డి వాసు, మాజీ చైర్మన్లు జంపాన పూర్ణచంద్రరావు, ఖుద్దూస్, పార్టీ నాయకులు నరేశ్, చిరంజీవి, ఫణి, అజ్మతుల్లా, నరేంద్ర, సుబ్రమణ్యం పాల్గొన్నారు.

● తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు దండమూడి చౌదరి ఆధ్వర్యంలో ఆకునూరులో పర్యటించి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు తెలియజేశారు. గ్రామ సర్పంచ్ గోలి వసంతకుమార్, వెలగపూడి వెంకటేశ్వరరావు, కోడె హరీశ్, బాబీ, నాని తదితరులు పాల్గొన్నారు.



పోరంకి యానాది కాలనీలో నిత్యావసరాలను అందజేస్తున్న అనుమోలు

పేదల అభ్యున్నతికి బాధ్యత తీసుకోవాలి

టీడీపీ తాడిగడప మునిసిపాలిటీ అధ్యక్షుడు అనుమోలు

పెనమలూరు, జూలై 29 (ఆంధ్రజ్యోతి) : సమాజంలో ఆర్థికంగా ఉన్నత స్థాయికి చేరిన వారు తమ వంతు సాయంగా సమాజానికి తిరిగివ్వవలసిన బాధ్యత తీసుకోవాలని టీడీపీ తాడిగడప మునిసిపాలిటీ అధ్యక్షుడు అనుమోలు ప్రభాకరరావు పేర్కొన్నారు. మంగళవారం ఏపీ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన జీరో పావర్టీ పీ4 కార్యక్రమంలో భాగంగా పోరంకి 5వ సచివాలయ పరిధిలో తాను దత్తత తీసుకొన్న 35యానాది కుటుంబాలకు నిత్యావసర వస్తువుల కిట్లను పంపిణీ చేసే కార్యక్రమంలో అధికారులతో కలిసి అనుమోలు పాల్గొన్నారు. యానాదులకు అన్ని విధాలా సహాయసహకారాలు అందించడంలో తన పాత్ర ఎప్పటికీ ఉంటుందని పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రత్యేకాధికారి మురళీకిషోర్ మాట్లాడుతూ, పేదరికం నుంచి బయట పడాలంటే ప్రభుత్వం తెస్తున్న సంక్షేమ పథకాల ఫలాలను అందిపుచ్చుకొని విద్యాభ్యాసాన్ని కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ షేక్ నజీర్, ఎంపీడీవో బండి ప్రణవి, అనుమోలు సురేష్, గద్దె ఆర్తి, రిషి, హరీష్, ప్రమోద్, కార్తీక్, బ్రహ్మం, పద్మ పాల్గొన్నారు.

వైద్యుల పనితీరుపై టీడీపీ నేతల మండిపాటు



ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులను నిలదీస్తున్న టీడీపీ నేత తుమ్మలపల్లి

కంకిపాడు, జూలై 29 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ ఆసుపత్రిలో పేదలకు వైద్యం అందకుండా పోయిందని టీడీపీ సీనియర్ నాయకులు తుమ్మలపల్లి ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాదంలో గాయాలపాలైన ఓ వృద్ధుడు, మరో వ్యక్తి మంగళవారం మధ్యాహ్నం 1 గంట సమయంలో ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చారు. వైద్య సిబ్బంది క్షతగాత్రుల గోడు పట్టించుకోలేదు. దీంతో ఆగ్రహం వ్యక్తం చేసిన పలువురు సమాచారాన్ని టీడీపీ నేత తుమ్మలపల్లి దృష్టికి తీసుకువెళ్లారు. సమాచారం అందుకున్న ఆయన హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని పేదలకు వైద్యం అందించరా అంటూ వైద్యులను ప్రశ్నించారు. తక్షణం వైద్యం అం దిచాలని వైద్య సిబ్బందిని కోరారు. ఈ కార్యక్రమంలో కంకిపాడు క్లస్టర్ కో కన్వీనర్ పులి శ్రీనివాసరావు, ఏనుగు జయప్రకాష్, కొండా నాగేశ్వరరావు, చిట్టూరి నాగేశ్వరరావు, బాజి పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి డైలీ క్లాసిఫైడ్స్ DAILY CLASSIFIEDS

GOLD FINANCE



» బంగారం కొనబడును, బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకు తీసుకుంటాం. (స్పాట్ క్యాష్) సంప్ర :88024 89999
AJB-209460

లీజు / అద్దెకు

» శ్రీ అవినాష్, లాడ్జి, 2వలైను, 4వ క్రాస్ రోడ్డు, జవహర్ ఆటోనగర్, విజయవాడ రన్నింగ్‌లో ఉన్న లాడ్జి 9 రూములు, హాల్, ఫర్నీచర్, టీవీలతో సహా సంప్ర: © 99519 01540
AJB-235726

PLOT FOR SALE

» బందరు రోడ్డు, కంకిపాడు టోల్ గేట్ రాబోయే ORR ముందు హైవేకి 2Km దావులూరు ఊరికి ఆనుకొని 5 ఎ. పంచాయతీ లేఅవుట్ అన్ని వసతులతో స్పాట్ రిజిస్ట్రేషన్ స్పాట్ కన్‌స్ట్రక్షన్స్ గ.8900/-
Hyma Prasad © 99596 45468
AJB-194

WANTED

» DTDC, భవానీపురం ఏరియాలో పనిచేయుటకు కొరియర్ బాయ్స్ కావలెను. పార్ట్ టైమ్ (లేదా) ఫుల్ టైమ్ ఎవరైనా అప్లయి చేయవచ్చు. శాలరీ: 8500/- to 14000/-. © 92995 52535
AJB-235580

EDUCATION

» PRABHAS COLLEGES, VJA: DIST / ONLINE: MBA, MCA, MA, M.COM, M.Sc., BCA, BBA, B.Sc., BA, ADMS. L.Dt.: 10-8-2025, Ph:99634 72800, 99634 72819, 94935 32525
AJB-70

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా సమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
ప్రతి అవసరానికి - వేగవంతమైన ఫలితం
GST 5% Extra
REAL ESTATE | SITUATION VACANT | TO LET | AUTOMOTIVE | COMPUTERS | HEALTH CARE | EDUCATION | ENTERTAINMENT
బ్లాక్ & వైట్ 4 లైన్ల ప్రకటన రూ॥290/- ప్రతి అదనపు లైనుకు రూ॥ 40/- కలర్ 30% EXTRA
1 టౌన్: 99854 09286, పటమట: 99854 11868, ఎం.జి.రోడ్, గొల్లపూడి: 99854 85777, మధురానగర్, ఎస్.ఎన్.పురం, గాంధీనగర్: 99854 11733, గన్నవరం, కంకిపాడు: 99854 11733, 99854 09240

పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేయాలనుకుంటున్నారా...?



మీ కుటుంబ సభ్యులలో
మీ బంధుమిత్రులలో
మీ సహోద్యోగులలో
ఎవరైనా పదవీ విరమణ చేస్తున్నారా?
అయితే వారికి తీపి గుర్తుగా
'ఆంధ్రజ్యోతి' ద్వారా అందించండి
ఆత్మీయ శుభాకాంక్షలు
GST 5% Extra

ఆంధ్రజ్యోతి
ఆంధ్రజ్యోతి బిల్డింగ్స్, సర్వే నెం. 70/1 & 2, వెదురుపావులూరు, ముస్తాబాద, గన్నవరం మండలం, కృష్ణాజిల్లా.
అందిస్తోంది
సిటీ / జిల్లా ప్రకటనలకు 25% డిస్కౌంట్
జోన్ ప్రకటనలకు 15% డిస్కౌంట్
పటమట : 99854 11868, 1 టౌన్ : 99854 09286
ఎం.జి.రోడ్, గొల్లపూడి : 99854 85777, పెనమలూరు : 99854 09240
మధురానగర్, ఎస్.ఎన్.పురం, గాంధీనగర్ : 99854 11733
గన్నవరం, కంకిపాడు : 99854 11733, 99854 09240

ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కోసం సంప్రదించాల్సిన నెంబర్లు
© 99854 09240, 99854 11733, 99854 09286

ఆంధ్రజ్యోతి దినపత్రిక కావాల్సిన వారు ఈ కింది నెంబర్లను సంప్రదించగలరు
© సర్క్యులేషన్ మేనేజర్ 9985411604,
డీజీఎం : 9885821929, జీఎం : 99854 11234



వారధి వద్ద మారని సీన్!



స్పీడ్ బ్రేకర్లతో ఎన్‌హెచ్‌పై నిలిచిపోతున్న వాహనాలు

బెడిసికొట్టిన అధికారుల వ్యూహం ● మరింత ప్రమాదకరంగా రెండు కిలోమీటర్ల డేంజర్ జోన్

ఆంధ్రజ్యోతి - విజయవాడ సిటీ: ఒక సమస్య పరిష్కారానికి రోడ్డెక్కిన ప్రణాళిక మరో కొత్త సమస్యను తెచ్చిపెడుతోంది. సమస్య పరిష్కారం కాకపోగా సాఫీగా సాగాల్సిన ట్రాఫిక్ స్తంభించిపోతోంది. విజయవాడ-గుంటూరు-విజయవాడ మార్గంలో కనకదుర్గమ్మ వారధి వద్ద ఉన్న పరిస్థితి ఇది. ఇక్కడ ఏర్పాటు చేసిన స్పీడు బ్రేకర్లతో నేతాజీ బ్రిడ్జికి సమీపాన ఉన్న జాతీయ రహదారిపై కొత్త సమస్యను తెచ్చిన విషయం తెలిసిందే. వారధి ఎక్కే వాహనాలు స్వల్పంగా, దిగే వాహనాలు భారీగా నిలిచి ట్రాఫిక్ స్తంభించిపోతోంది. దీంతో వాహనదారులు, పౌరులు గగ్గోలు పెట్టడంతో ట్రాఫిక్ అధికారులు బ్రేకర్ల తొలగింపును చేపట్టారు.

గుంటూరు వైపు మార్గంలో సాయిబాబా ఆలయానికి ఎదురుగా మూడు స్పీడు బ్రేకర్లను ఏర్పాటు చేస్తే వాటిలో ఒకదాన్ని తొలగించారు. విజయవాడ వైపు వచ్చే మార్గంలో ఆరు స్పీడు బ్రేకర్లను ఏర్పాటు చేస్తే వాటిలో మూడింటిని తొలగించారు. అయినా ఎలాంటి మార్పు రాలేదు. వారధి ఎక్కి గుంటూరు వెళ్లాల్సిన వాహనాలు, వారధి దిగి విజయవాడలోకి రావాల్సిన వాహనాలు వేగాన్ని సున్నాకు తగ్గించుకుంటున్నాయి. దీంతో వెనుక వైపున్న వాహనాలూ అదే స్థాయికి చేరుకుంటున్నారు. ఇలా వాహనాలు ఆగిపోవడంతో విజయవాడ వైపు వచ్చే వాహనాలు వారధి పై ఓవర్ ఎక్కుతున్నాయి. కోల్‌కతా - చెన్నై జాతీయ రహదారి, మచిలీపట్నం - హైదరాబాద్ జాతీయ రహదారులు కలిసే కనకదుర్గ వారధి వద్ద ప్రమాదాల నివారణకు పోలీసులు తాజాగా తీసుకున్న చర్యలు బెడిసికొట్టాయి. జాతీయ రహదారుల నిబంధనలకు విరుద్ధంగా వారధికి ఇరువైపులా స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడం సరికొత్త సమస్యకు దారి తీసింది.

డేంజర్ జోన్

ఎంజీ రోడ్డు నుంచి కృష్ణలంకకు చేరుకునే వాహనదారులు పశువుల ఆసుపత్రి జంక్షన్ నుంచి నేతాజీ బ్రిడ్జి మీదుగా జాతీయ రహదారికి చేరుకుంటారు. నేతాజీ బ్రిడ్జి నుంచి యూ టర్న్ తీసుకునే ప్రాంతం కాస్త దూరంగా, కనకదుర్గ వారధి కూడలి కాస్త దగ్గరగా ఉంటుంది. దీంతో వాహనదారులు నిబంధనలకు విరుద్ధంగా కుడి చేతి వైపు తిరిగి వారధి కూడలి చేరుకునే ప్రయత్నం చేస్తున్నారు. వారధి సర్కిల్ దిగువ భాగంలో ఎదురుగా ప్రయాణిస్తున్నారు. ఈ క్రమంలో ఈ రెండు ప్రాంతాల నుంచి వేగంగా వెళ్లే వాహనాలు ఢీ కొట్టి ప్రమాదాలు జరుగుతున్నాయి. కూడలి వద్ద ఉన్న మసీదు కారణంగా జాతీయ రహదారికి బాటిల్ నెక్ (కుచించుపోయి)లా ఉంటుంది. ఈ ప్రాంతంలోనే అత్యధిక ప్రమాదాలు జరుగుతున్నాయి. 2 నెలల్లో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. వారిలో ఇద్దరు పాదచారులు. ఈ ప్రమాదాల నివారణకే ట్రాఫిక్ పోలీసులు ఈ స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేశారు.

పారని అధికారుల తంత్రం

బెంజిసర్కిల్ నుంచి వారధికి వెళ్లే మార్గంలో దిగువన జాతీయ రహదారిపై మూడు స్పీడ్ బ్రేకర్లు, వచ్చేమార్గంలో వారధి దిగువన నేతాజీ బ్రిడ్జి సమీపంలో ఆరు స్పీడ్ బ్రేకర్లను అధికారులు ఏర్పాటు చేశారు. దీంతో ఈ ప్రాంతాలకు రాగానే వాహనాల వేగం తగ్గిపోతుంది. దీని ప్రభావం జాతీయ రహదారిపై ప్రయాణించే వాహనాలపై పడుతోంది. ముందున్న వాహనాల వేగం తగ్గిపోవడంతో ట్రాఫిక్ స్థంభించిపోతుంది. అలాగే వారధి పైకి వాహనాలు చేరుకునే వైపు వేసిన స్పీడ్ బ్రేకర్ల కారణంగా బెంజిసర్కిల్, స్క్యూ బ్రిడ్జి వద్ద ట్రాఫిక్ స్థంభించిపోతోంది. ఈ ట్రాఫిక్ జామ్ ఎంజీ రోడ్డు, బందరు రోడ్డుపైన తీవ్ర ప్రభావం చూపుతోంది.

ఈ సమస్యను ఆంధ్రజ్యోతి దినపత్రిక ఈ నెల 29న మంగళవారం ప్రముఖంగా ప్రచురించింది. దీనికి స్పందించిన పోలీసులు ఓ వైపున్న ఆరు స్పీడ్ బ్రేకర్లలో మూడింటినీ, మరోవైపున్న మూడు స్పీడ్ బ్రేకర్లలో ఒకటి తొలగించారు. బ్రేకర్లను పూర్తిగా తొలగించకపోవడంతో ట్రాఫిక్ సమస్య యథావిధిగానే ఉంది. మరోవైపు నేతాజీ బ్రిడ్జి నుంచి కృష్ణలంక వెళ్లే వాహన చోదకులు రాంగ్ రూట్‌లోనే ప్రయాణం కొనసాగిస్తున్నారు. ఇక్కడ బ్రేకర్ల స్థానంలో బ్లింకర్స్ ఏర్పాటు చేస్తే బాగుంటుందని వాహనదారులు అభిప్రాయపడుతున్నారు.



విజయవాడ వైపు మార్గంలో ఆరు స్పీడు బ్రేకర్లలో రెండు, గుంటూరు వైపు మార్గంలో ఒక బ్రేకర్ తొలగించిన అధికారులు, హైదరాబాద్ వైపు నుంచి వస్తున్న వాహనాలకు అడ్డంగా వెళుతున్న పాదచారులు

మహిళల కోసం మహాయజ్ఞం

ఉచిత ప్రయాణానికి ఆర్టీసీ బస్సుల సన్నద్ధం!

ఆంధ్రజ్యోతి, విజయవాడ: మహిళలకు ఉచిత బస్సు పథకం అమలుకు 'ఆర్టీసీ' ఒక మహాయజ్ఞంలా బస్సులను సిద్ధం చేస్తోంది. బస్సుల అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని పక్కన పెట్టినప్పటికీ ఉపయోగించగల సూపర్ లగ్జరీ బస్సులకు సిటీ బస్సుల రూపం ఇస్తూ వాటిని దుర్భేధ్య పరుస్తోంది. విద్యాధరపురంలోని విజయవాడ జోనల్ వర్క్‌షాప్‌లో ఇప్పటి వరకు నాలుగు బస్సులను ఇలా కొత్తగా రూపకల్పన చేసి డిపోలకు పంపించారు. మరో 16 బస్సులను ఇలాగే మార్చేందుకు జోనల్ వర్క్‌షాప్‌లో పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. సూపర్ లగ్జరీ బస్సుల ఛాసిస్‌లు బాగుంటే వాటికి సిటీ బస్సుల బాడీలను అమర్చుతున్నారు. సూపర్ లగ్జరీ బస్సుల ఛాసిస్‌లు బాగా లేక, బాడీలు బాగుంటే వాటిని బాగున్న సిటీ బస్సుల ఛాసిస్‌లపై అమర్చుతున్నారు. రెండూ బాగున్న సూపర్ లగ్జరీ బస్సుల లుక్‌ను మార్చి సిటీ బస్సుల్లా మార్చుతున్నారు. విజయవాడ జోన్ ఈడీ రాజా రత్నం ఆదేశాల మేరకు జోనల్ వర్క్స్ మేనేజర్ షబ్నం పర్యవేక్షణలో పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. కొత్త బస్సులు కొనుగోలు చేసే పరిస్థితి లేకపోవటం, ఒకవేళ కొనుగోలు చేయాలన్నా ఛాసిస్‌లపై పూర్తిస్థాయిలో బాడీ బిల్డింగ్ చేయటానికి నెలల సమయం పడుతుంది. దీంతో నిరుపయోగంగా ఉన్న బస్సులను దుర్భేద్యంగా తీర్చిదిద్దే పనులకు శ్రీకారం చుట్టారు. విజయవాడ రీజియన్ పరిధిలో ఈ పథకం అమలుకు 75 బస్సులు అవసరమని ఆర్టీసీ ఉన్నతాధికారులు ప్రతిపాదించారు. వీటిలో సూపర్ లగ్జరీ బస్సులను సిటీ బస్సులుగా మార్చటం వల్ల ప్రస్తుతం 20 వరకు ఆర్టీసీ సమకూర్చుకోగలుగుతోంది.



జోనల్ వర్క్‌షాపులో బస్సులకు మరమ్మతులు నిర్వహిస్తున్న సిబ్బంది

సిటీ బస్సుల కండీషన్ మెరుగుకు చర్యలు

నగర పరిధిలో తిరిగే సిటీ బస్సులను సైతం దుర్భేద్యంగా తీర్చిదిద్దేందుకు ఆర్టీసీ చర్యలు చేపట్టింది. మహిళల ఉచిత బస్సు పథకంతో బస్సులపై లోడ్ ఎక్కువగా పడే అవకాశం ఉంది. దీంతో బస్సులు మొరాయించకుండా ఉండటానికి వీలుగా ఉన్న అన్ని బస్సులను ఎక్కడికక్కడ డిపోల్లో దుర్భేధ్య పరుస్తున్నారు. బస్సుల లుక్‌ను కూడా మార్చేస్తున్నారు. కొత్త కిటికీలు, బస్సులకు రంగులు, లోపల లైట్లు, మంచి సీటింగ్ బస్సుల్లోని లోపాలను సరిచేస్తున్నారు. ఉమ్మడి కృష్ణా జిల్లాలో ఎక్కడికక్కడ బస్ డిపోల్లో పనులు జరుగుతున్నాయి. పెద్ద పెద్ద మరమ్మతులు, పూర్తిగా బాడీ డ్యామేజ్‌లను సరిచేయాలన్నా, మెకానికల్ అంశాలన్నీ జోనల్ వర్క్‌షాప్‌లోనే జరుగుతున్నాయి. డ్యామేజీ అయినచోట రేకులను తొలగించి కొత్తగా రేకులు వేసి వెల్డింగ్ చేపడుతున్నారు. సిటీ బస్సుల్లో చాలా వరకు రన్నింగ్‌లో ఉండగా ఊగిపోతుంటాయి. వీటిని సరి చేస్తున్నారు. కొన్ని బస్సులకు పెయింటింగ్ చేయాల్సి ఉండటంతో బాడీలను బయటకు తీసి పూర్తిగా టింకరింగ్ చేసి పెయింటింగ్ చేస్తున్నారు. కమాన్ కట్టలు విరిగిపోయి ఉంటే వాటిని వెల్డింగ్ ద్వారా అతికిస్తున్నారు. ఇలా సిటీ బస్సులను అన్ని విభాగాలలోనూ దుర్భేధ్యపరుస్తున్నారు.

పల్లె వెలుగులకు సైతం..

ఉమ్మడి కృష్ణా జిల్లా వ్యాప్తంగా ఉన్న పల్లె వెలుగు బస్సులకు కూడా పెద్ద ఎత్తున మరమ్మతులు చేపడుతున్నారు. రెండు జిల్లాల్లో డిపోల స్థాయిలోనే నూటికి 95 శాతం బస్సులకు మరమ్మతులు జరుగుతున్నాయి. పల్లె వెలుగు బస్సులకు కూడా ఎక్కడికక్కడ పెయింటింగ్స్ వేస్తున్నారు. మహిళలకు ఉచిత బస్సు పథకంలో భాగంగా సిటీ, పల్లెవెలుగు బస్సులే కీలకం కాబట్టి పూర్తి సన్నద్ధంగా ఉంచేందుకు ఆర్టీసీ అధికారులు ఒక మహాయజ్ఞంలా పనులు చేయిస్తున్నారు.



స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహిద్దాం

● ఏర్పాట్లను పూర్తిచేయండి: కలెక్టర్ లక్ష్మీశ

కలెక్టరేట్, జూలై 29 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రస్థాయి 79వ స్వాతంత్ర్య వేడుకలను వైభవంగా నిర్వహించేందుకు ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు అన్ని ఏర్పాట్లను త్వరగా పూర్తిచేయాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు. స్వాతంత్ర్య వేడుకలు - 2025కు చేయాల్సిన ఏర్పాట్లపై కలెక్టర్ లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఇలక్కియాతో కలిసి మంగళవారం కలెక్టరేట్‌లో సమన్వయ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు 15న రాష్ట్రస్థాయి స్వాతంత్ర్య వేడుకల నిర్వహణకు చేయాల్సిన ఏర్పాట్లపై ప్రత్యేకంగా దృష్టిసారించాలన్నారు. ముఖ్యమంత్రి, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులతో పాటు దాదాపు 5వేల మంది విద్యార్థులు వేడుకల్లో పాల్గొంటారన్నారు. చిన్నారులకు అవసరమైన అల్పాహారం, తాగునీరు అందించేలా విద్యాశాఖాధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. నిరంతర విద్యుత్ జరిగేలా విద్యుత్ శాఖాధికారులు జనరేటర్లను ఏర్పాటు చేయాలన్నారు. వైద్యారోగ్య శాఖ అత్యవసర మందులతో ప్రత్యేక మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు. వేడుకల ప్రత్యక్ష ప్రసారంతో పాటు పబ్లిక్ అడ్రసింగ్ సిస్టమ్‌కు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సమాచార శాఖ అధికారులకు సూచించారు. రెవెన్యూ, పోలీసు, మున్సిపల్, ఆర్అండ్‌బీ, ట్రాన్స్‌కో, అగ్నిమాపక, ఏపీఎస్ ఆర్టీసీ, వైద్యారోగ్యం, పౌరసరఫరాలు, ఉద్యాన తదితర శాఖల అధికారులు సమన్వయంతో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. సాధారణ పరిపాలన శాఖ ప్రొటోకాల్ ప్రకారం కేటాయించిన గ్యాలరీల వారీగా పాస్‌లను జారీ చేయాలన్నారు. రిహార్సల్స్ నాటికి పూర్తిస్థాయి ఏర్పాట్లతో ప్రాంగణాన్ని సిద్ధంగా ఉంచాలని కలెక్టర్ ఆదేశించారు. డీసీపీ కేజీవీ సరిత, డీఆర్‌వో ఎం లక్ష్మీనరసింహం, విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, డీఎంహెచ్‌వో డాక్టర్ ఎం సుహాసిని, పౌరసరఫరాల శాఖ అధికారి ఏ పాపారావు, ఉద్యాన అధికారి పీ బాలాజీ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అర్థగణాంక శాఖలో సమస్యలు పరిష్కరించండి

● రాష్ట్ర అపెస్సా అధ్యక్షుడు రజనీష్ బాబు

గొల్లపూడి, జూలై 29 (ఆంధ్రజ్యోతి): అర్థగణాంక శాఖలో సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర అపెస్సా అధ్యక్షుడు ఎల్ రజనీష్ బాబు అన్నారు. ఆంధ్రప్రదేశ్ స్టాటిస్టికల్ సబార్డినేట్స్ అసోసియేషన్ (అపెస్సా) రాష్ట్ర జనరల్ బాడీ సమావేశం గొల్లపూడి అర్థగణాంక శాఖ కార్యాలయంలో మంగళవారం జరిగింది. అపెస్సా అధ్యక్షుడు ఎల్ రజనీష్ బాబు అధ్యక్షత వహించగా జనరల్ సెక్రటరీ బీవీ దుర్గాప్రసాద్ సంఘపరంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. ఈ ముఖ్య అతిథిగా హాజరైన అర్థ గణాంక శాఖ డైరెక్టర్ బీ గోపాల్‌కు రాష్ట్రంలోని మండలాలు, డివిజన్‌లు, జిల్లాల్లో పని చేస్తున్న సహాయ గణాంకాధికారులు, ఉప గణాంకాధికారులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను వివరించి ప్రధాన సమస్యలను పరిష్కరించాలన్నారు. శాఖ డైరెక్టర్ బీ గోపాల్ సానుకూలంగా స్పందించి పరిష్కరిస్తామన్నారు. అసోసియేట్ ప్రెసిడెంట్ కే చెంచురెడ్డి, వైస్ ప్రెసిడెంట్ ఏపీఎస్‌నాయుడు, జాయింట్ సెక్రటరీ బీవీ మాధవి, ట్రెజరర్ సీహెచ్ నాగరాజు, ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

బీసీ రక్షణ చట్టాన్ని తక్షణమే అమలు చేయాలి

● బీసీ రమణ, ఉప్పులేటి దేవీప్రసాద్

ధర్నాచౌక్, జూలై 29 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు బీసీ రక్షణ చట్టాన్ని వెంటనే అమలు చేసి బీసీల రక్షణకు దోహదపడాలని జాతీయ బీసీ చైతన్య సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు బీసీ రమణ కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక ధర్నా చౌక్‌లో మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్దాలుగా రాష్ట్రవ్యాప్తంగా బీసీలపై దాడులు, హత్యలు, అత్యాచారాలు జరుగుతున్నా పాలకులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పులేటి దేవీప్రసాద్ ఈ ధర్నాలో పాల్గొని సంఘీభావం తెలిపారు. ఆర్పీఐ నేతలు లోడా అప్పారావు, భాస్కర్, మహేంద్ర, సత్యనారాయణ, బీసీ చైతన్య సమితి నేతలు పాల్గొన్నారు.

కొడాలి నానిపై తదుపరి చర్యలు నిలుపుదల

పోలీసులపై అనుచిత వ్యాఖ్యల కేసులో హైకోర్టు ఉత్తర్వులు

విచారణ నెల రోజులకు వాయిదా

అమరావతి, జూలై 29 (ఆంధ్రజ్యోతి): పోలీసులపై అనుచిత వ్యాఖ్యల వ్యవహారంలో మచిలీపట్నం స్టేషన్‌లో నమోదైన కేసులో వైసీపీ నేత, మాజీ మంత్రి కొడాలి నానిపై తదుపరి చర్యలన్నింటినీ హైకోర్టు నిలుపుదల చేసింది. విచారణను నెల రోజులకు వాయిదా వేసింది. అప్పటివరకు మధ్యంతర ఉత్తర్వులు అమల్లో ఉంటాయని స్పష్టం చేసింది. ఈ మేరకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వై.లక్ష్మణరావు మంగళవారం ఉత్తర్వులిచ్చారు. ఈ కేసును కొట్టివేయాలని కోరుతూ కొడాలి నాని వేసిన పిటిషన్ హైకోర్టులో మంగళవారం విచారణకు వచ్చింది. పిటిషనర్ తరఫు న్యాయవాది పి.శశిధర్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ పోలీసులు నమోదు చేసిన సెక్షన్లు పిటిషనర్‌కు వర్తించవన్నారు. అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ నీలోత్పల్ వాదనలు వినిపిస్తూ.. పిటిషనర్ వ్యాఖ్యలు రెచ్చగొట్టేలా ఉన్నాయని, వాటిని ఆంగ్లంలోకి తర్జుమా చేసి కోర్టు ముందు ఉంచేందుకు సమయం ఇవ్వాలని కోరారు. పోలీసులు నమోదు చేసిన సెక్షన్లు పిటిషనర్‌కు వర్తిస్తాయన్నారు. ఇరువైపు వాదనలు విన్న న్యాయమూర్తి, తదుపరి చర్యలు నిలుపుదల చేస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చారు.

సీఆర్‌డీఏ పార్కింగ్ ఆక్రమణ

లెనిన్ సెంటర్‌లో మళ్లీ ఆక్రమణలు ● చోద్యం చూస్తున్న వీఎంసీ సిబ్బంది ● వేలం వేసి మరీ స్థలాల కేటాయింపు

గవర్నర్‌పేట, ఆంధ్రజ్యోతి: సీఆర్‌డీఏ కార్యాలయానికి వచ్చే వివిధ శాఖల అధికారులు, విజిటర్స్ కోసం లెనిన్ సెంటర్‌లోని పార్కు ఉత్తరం వైపు ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలాన్ని కబ్జాదారులు గుట్టు చప్పుడు కాకుండా మింగేశారు. నూడిల్స్ బళ్ల నిర్వాహకుల నుంచి వేలాది రూపాయలు వసూలు చేసి ఆ స్థలాన్ని వారికి కేటాయించి చేతులు దులుపుకున్నారు. పార్కుకు ఉత్తరం వైపునున్న స్థలంలో ఎన్నో ఏళ్లుగా నూడిల్స్ బళ్లుండేవి. దీంతో అక్కడి కార్పొరేట్ వస్త్ర దుకాణం యాజమాన్యం అధికారులకు ఫిర్యాదు చేసి అక్కడి నుంచి వాటిని తీయించి వేశారు. కార్పొరేషన్‌కు తాము పార్కింగ్ ఫీజు కడుతున్నామని, ఇక్కడ బళ్లు పెట్టడానికి వీలులేదని వస్త్ర దుకాణం నిర్వాహకులు బారికెట్లు ఏర్పాటు చేశారు. దీంతో నూడిల్స్ బళ్ళు పెట్టుకునే వారికి జీవనోపాధి కరువైంది. ఎన్నో సంవత్సరాలుగా వ్యాపారాల చేసుకుంటున్న తమకు నీడ లేకుండా చేశారని వారు వాపోతున్నారు. 4 అంతస్తుల భవనాల్లో వ్యాపారం చేసే వస్త్ర దుకాణం యాజమాన్యం పార్కింగ్ కోసం సొంత స్థలం ఏర్పాటు చేసుకోకుండా పేదలు వ్యాపారాలు చేసుకునే రోడ్డు మార్జిన్‌ను లీజుకు తీసుకున్నామని చెప్పడం పట్ల నూడిల్స్ బళ్ళ హాకర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదే అదనుగా వ్యాపారాలు చేసుకోవడానికి దారిలేక ఇబ్బందులు పడుతున్న నూడిల్స్ హాకర్ల వీక్‌నెస్‌ను క్యాష్ చేసుకోవడానికి లెనిన్ సెంటర్‌లో పాతుకుపోయి కబ్జాపర్వాలు సాగిస్తున్న కబ్జాదారులు రంగప్రవేశం చేసి చక్రం తిప్పారు. అదే తడవుగా సీఆర్‌డీఏ కార్యాలయానికి వచ్చే వాహనదారులకు ఏర్పాటు చేసిన స్థలాన్ని కబ్జాచేశారు. నూడిల్స్ వ్యాపారం చేసుకునే వారితో రాయభారాలు నడిపి వారి నుంచి వేలాది రూపాయాలు వసూలు చేసి కబ్జా చేసిన స్థలంలో రాత్రికి రాత్రి నూడిల్స్ బళ్ళు ఏర్పాటు చేయించారు. దీంతో సీఆర్‌డిఏ కార్యాలయానికి వచ్చే వాహనదారులు తమ వాహనాలు ఎక్కడ పార్కు చేసుకోవాలో తెలియక రోడ్డు మీదనే పార్కు చేసి వెళుతూ ట్రాఫిక్‌కు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



సీఆర్‌డీఏకు వచ్చేవారి కోసం ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలంలో రాత్రికి రాత్రి వెలసిన నూడిల్స్ బళ్లు

ఏపీలో 227 ఎఫ్‌పీవోలకు ఈక్విటీ గ్రాంట్

● కేంద్ర వ్యవసాయం, రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్

వన్‌టౌన్, జూలై 29 (ఆంధ్రజ్యోతి): రైతుల ఆదాయాన్ని పెంచేందుకు, మార్కెట్ అవకాశాలను విస్తరించేందుకు, మహిళా రైతుల పాత్రను బలోపేతం చేయడంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం '10,000 రైతుల ఉత్పత్తిదారుల సంస్థల స్థాపన, ప్రోత్సాహం' పథకాన్ని అమలు చేస్తోంది. ఈ పథకం కింద దేశవ్యాప్తంగా ఇప్పటి వరకు 10,000 రైతు ఉత్పత్తిదారుల సంస్థ (ఎఫ్‌పీవో)లు నమోదు కాగా, రైతు ఉత్పత్తిదారుల సంస్థలకు ఈక్విటీ గ్రాంట్ మంజూరైంది. ఇందులో ఏపీకి చెందిన 227 ఎఫ్‌పీవోలు లబ్ధి పొందాయని లోక్‌సభలో మంగళవారం ప్రశ్నోత్తరాల సమయంలో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ లిఖితపూర్వకంగా సమాధానమిచ్చారు.

దేశంలో నమోదైన ఎఫ్‌పీవోల సంఖ్య, ఏపీలో జిల్లాల వారీగా వివరాలు, సంవత్సరాల వారీగా లబ్ధి పొందిన రైతుల సంఖ్య రాష్ట్రాల వారీగా, మహిళల ఆధ్వర్యంలోని ఎఫ్‌పీవోల వివరాలు, ప్రభుత్వం చేసిన మ్యాపింగ్ ప్రకారం ఏపీలో ప్రధాన పంటలు, వస్తువులు వివరాలు, ఈక్విటీ గ్రాంట్స్ మంజూరు వివరాలు, క్లస్టర్ బేస్డ్ బిజినెస్ ఆర్గనైజేషన్ ద్వారా ఎఫ్‌పీవోలకు అందిస్తున్న శిక్షణ వివరాలపై ఎంపీ కేశినేని చిన్ని, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు కేంద్ర వ్యవసాయం, రైతుల సంక్షేమ మంత్రిత్వ శాఖను ప్రశ్నించారు. కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ వివరణ ఇస్తూ ఏపీకి 714 ఎఫ్‌పీవోలు ఏర్పాటయ్యాయని, దేశవ్యాప్తంగా ఇప్పటివరకు 36.71 లక్షల మంది రైతులు లబ్ధి పొందారన్నారు. దేశవ్యాప్తంగా 1,663 ఎఫ్‌పీవోలు పూర్తిగా మహిళల ఆధ్వర్యంలో ఉన్నాయని, వీటితో పాటుగా 949 ఎఫ్‌పీవోల్లో 50శాతం కంటే ఎక్కువ మహిళా సభ్యులున్నారన్నారు.

ఏపీలో మాత్రమే 228 ఎఫ్‌పీవోలు పూర్తిగా మహిళల ఆధ్వర్యంలో ఉండగా, 45 ఎఫ్‌పీవోల్లో సగానికి పైగా మహిళా రైతులు సభ్యులుగా ఉన్నారన్నారు. రాష్ట్రంలో బియ్యం, పప్పులు, పసుపు, టమాటా, మామిడి, మిరపకాయ, కొబ్బరి, జీడిపప్పు వంటి పంటలతో పాటు పశుసంవర్ధక, మత్స్యరంగాల అభివృద్ధికి కూడా ఈ పథకం వర్తించిందని మంత్రి తెలిపారు.

కౌలు రైతుల ఖాతాల్లో డబ్బులు

● రాజధాని రైతులకు శఠగోపం కథనాన్ని తప్పుబట్టిన సీఆర్డీఏ కమిషనర్
● ఇప్పటివరకు రూ. 164.21 కోట్ల నగదు జమ
● ఇంకా రూ.61.34 కోట్లు మాత్రమే చెల్లించాలి
● సాంకేతిక కారణాలతోనే జాప్యం
● సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబు

విజయవాడ, జూలై 29 (ఆంధ్రజ్యోతి): రాజధాని రైతులకు 2024-25 ఏడాదికి సంబంధించి చెల్లించాల్సిన వార్షిక కౌలు డబ్బులను వారి బ్యాంక్ ఖాతాల్లో జమచేసినట్టు సీఆర్డీఏ కమిషనర్ కే కన్నబాబు తెలిపారు. మంగళవారం మీడియాకు విడుదల చేసిన ఓ ప్రకటనలో తెలుపుతూ, 'రాజధాని రైతులకు శఠగోపం' అనే శీర్షికతో ఓ పత్రికలో వచ్చిన కథనం అవాస్తమన్నారు. వాస్తవానికి రైతులకు మొత్తం రూ.225.55 కోట్లను కౌలు చెల్లించాల్సి ఉండగా, ఇప్పటివరకు రూ.164.21 కోట్లను రైతుల బ్యాంకు ఖాతాల్లో ప్రభుత్వం జమచేసినట్టు తెలిపారు. ఇంకా రూ.61.34 కోట్లు మాత్రమే చెల్లించాల్సి ఉందన్నారు. అయితే రైతుల బ్యాంక్ ఖాతాల లింకేజీ ప్రక్రియలో వచ్చిన సాంకేతిక కారణాలు, కొంతమంది రైతులు తమ ప్లాట్లను అమ్మడం, అలాగే మరణించిన రైతుల కుటుంబసభ్యుల వివరాలు అందకపోవడంతో నిధులు జమకాలేదని సంబంధిత కమిషనర్ తెలిపారు. గత శుక్రవారం నిర్వహించిన గ్రీవెన్స్ డేలో అందజేసిన ఫిర్యాదులను పరిష్కరించి కౌలు రైతులకు నగదును త్వరలో జమచేయడం జరుగుతుందన్నారు. అయితే అర్హత ఉన్న రైతులకు సైతం కౌలు జమకాలేదని మాజీ సీఎం జగన్‌కు సంబంధించిన ఓ వార్తాపత్రిక తప్పుడు కథనాన్ని ప్రచురించిందని, ఆ వార్త పూర్తిగా అవాస్తవమని అధికారులు లెక్కలతో సహా వివరించారు.

పోలీస్‌స్టేషన్ వద్ద పురుగుమందు తాగి మహిళ ఆత్మహత్యాయత్నం

మచిలీపట్నం క్రైం, జూలై 29 (ఆంధ్రజ్యోతి): తన కుమార్తెను ప్రేమించి వివాహం చేసుకుంటానని నమ్మించి, 4 రోజుల క్రితం తనతో తీసుకెళ్లిన యువకుడు వివాహానికి కొంతకాలం ఆగాలని చెప్పడంతో యువతి తల్లి మంగళవారం రాత్రి చిలకలపూడి పోలీస్‌స్టేషన్ ఎదుట పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నం చేసింది. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మచిలీపట్నానికి చెందిన ఓ యువతీ, యువకులు ప్రేమించుకుంటున్నారు. వివాహం పేరుతో నమ్మించిన యువకుడు 4 రోజుల క్రితం యువతిని తనతో తీసుకెళ్లాడు. యువతి తల్లి ఫిర్యాదుతో పోలీసులు వీరిని మంగళవారం వెతికి పట్టుకువచ్చారు. ఇరు కుటుంబాల పెద్దలను స్టేషన్‌కు పిలిపించారు. కుమారుడు జీవితంలో స్థిరపడేందుకు ఏడాది పడుతుందని అప్పుడే పెళ్లి చేస్తానని యువకుడి తండ్రి ప్రతిపాదించాడు. దీంతో ఇరువర్గాలకు వాదన జరిగింది. ఆ యువకుడు తన కుమార్తెను వెంటనే వివాహం చేసుకోవాల్సిందేనని యువతి తల్లి పట్టుపడింది. అయినా యువకుడి తండ్రి అంగీకరించలేదు. దీంతో యువతి తల్లి తన కుమార్తెకు అన్యాయం జరుగుతుందంటూ పోలీస్‌స్టేషన్ ఆవరణలోనే పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నం చేసింది. పోలీసులు ఆమెను వెంటనే మచిలీపట్నం ఆసుపత్రికి తరలించారు. యువకుడి తండ్రి రాజకీయంగా పలుకుబడి కలిగిన వ్యక్తి కావడంతో ఈ అంశం చర్చనీయాంశమైంది. ఆసుపత్రిలో మహిళ చికిత్స పొందుతోంది.

బ్రాయిలర్ ధరలు
అమరావతి (రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్ 115, 124, 135
చికెన్ విత్ స్కిన్ 220
చికెన్ స్కిన్‌లెస్ 230
నెక్ కోడిగుడ్డు ధర (100)
విజయవాడ జోన్ రైతు ధర రూ. 475



ఘనంగా సామూహిక కలశ పూజ

పమిడిముక్కల , జూలై 29 (ఆంధ్రజ్యోతి) : మంటాడ అలివేలుమంగా పద్మావతి సమేత వైకుంఠ వేంకటేశ్వరస్వామి, శ్రీదేవి, భూ దేవి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రావణమాస ఆగమనోత్సవాల్లో భాగంగా మూడవ రోజు మంగళవారం ఉదయం కలశాభిషేకం, మధ్యాహ్నం స్వామి వారి సమష్టి కల్యాణాలు అంత్యంత వైభవంగా జరిపించారు. ఈ కార్యక్రమంలో ఉభయ దాతలు, భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించి పూజలు చేశారు. వంశపారంపర్య ధర్మకర్త రామమోహనరావు, కార్యనిర్వహణాధికారి సీహెచ్. హరిదుర్గా నాగేశ్వరరావు, సిబ్బంది సేవలందించారు.


వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

విన్నపాలు .. వినవలె..!

- అభివృద్ధికి ఆమడ దూరంలో కూచిపూడి
- వెలుగని వీధి లైట్లు
- రాత్రి వేళల్లో క్రిమికీటకాదులతో తిప్పలు
- భయాందోళనలో గ్రామస్థులు

(ఆంధ్రజ్యోతి - కూచిపూడి) : ప్రపంచ ప్రసిద్ధిగాంచిన కూచిపూడి నాట్య క్షేత్రం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంది. పేరుగొప్ప ఊరు దిబ్బ. చందంగా నేడు కూచిపూడిలో కనీసం వీధి లైట్లు వెలగకపోవటంతో అంధకారంలో గ్రామస్థులు కాలం గడుపుతున్నారు. కూచిపూడిలో కనీసం మూడు నెలల నుంచి పలు వీధుల్లో లైట్లు లేక ప్రజలు అష్ట కష్టాలు పడుతున్నారు. వర్షాకాలంలో విష సర్పాలు సంచరిస్తుంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని కాలం వెళ్లదీస్తున్నారు. ఊరికి దూరంగా విసిరేసినట్లుగా ఉండే జగన్నకాలనీలో పరిస్థితి మరింత భయానకరంగా ఉంది. గ్రామస్థులు, కాలనీ వాసులు అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ప్రజయోనం కనిపించటం లేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జగనన్న కాలనీల్లో చెరువులను తలపిస్తున్న రహదారులు, పిచ్చిమొక్కలు, ముళ్ల కంపలతో అల్లుకుపోయి రహదారులు కనిపించటం లేదని వాపోతున్నారు. వీధి లైట్లు వెలగటం లేదని, చెత్తబండి కాలనీల్లోకి అడుగు పెట్టిన దాఖలాలు లేవని పలువురి నుంచి విమర్శలు వినవస్తున్నాయి. పారిశుద్యం అధ్వానంగా ఉండటంతో అంటురోగాలు ప్రబలే అవకాశం ఉందని కాలనీ వాసులు వాపోతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధుల నుంచి ఎలాంటి స్పందన లేదని పేర్కొంటున్నారు.


పిచ్చిమొక్కలతో అల్లుకుపోయిన జగనన్న కాలనీ రహదారి

వీధి లైట్లు వెలగటం లేదు



ఎస్టీ కాలనీలో మూడు నెలల నుంచి వీధి లైట్లు వెలగటం లేదు. గ్రామపంచాయతీ అధికారులకు చెప్పినా ప్రయోజనం లేదు. ఇదిగో అదిగో అంటూ కాలయాపన చేస్తున్నారు. సరిగా సమాధానం చెప్పటం లేదు. మా వీధిలో స్వయంగా నేనే లైట్లు వేయించుకున్నాను.

కందుల జయరాం ,మాజీ సర్పంచ్

రాకపోకలకు ఇబ్బంది పడుతున్నాం



కాలనీ మొత్తం గడ్డి, పిచ్చిమొక్కలు అల్లుకుపోయి పాములు సంచరిస్తున్నాయి. పసి పిల్లలతో బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నాము. చెత్త బండి కాలనీలోకి రావటం లేదు. ఎక్కడి చెత్త అక్కడే పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతోంది.

అనన్య, కాలనీ వాసి

అధికారులు పట్టించుకోవడం లేదు



వీధి లైట్లు వెలగటం లేదని గ్రామ పంచాయతీలో గత మూడు నెలల నుంచి మొరపెట్టుకున్నా ప్రయోజనం కనిపించలేదు. నా కాలనీలో నేను వీధి లైట్లు వేయించుకోలేకపోయాను.

కందుల పైడమ్మ, 9వ వార్డుసభ్యురాలు

సంక్షేమ పథకాల అమలే ధ్యేయం

● ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా

పమిడిముక్కల, జూలై 29 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో అర్హులైన వారందరికి సంక్షేమ పథకాల అమలుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మంగళవారం హనుమంతపురం, ఐనంపూడిలో పర్యటించి కూటమి ప్రభుత్వం అమలుజేస్తున్న సంక్షే మపథకాలు ప్రజలకు వివరించి ముఖ్యమంత్రికి అండగా నిలవాలన్నారు. ఎన్టీఆర్ భరోసా పించన్ల పెంపు, దీపం పథకం ద్వారా మూడు ఉచిత గ్యాస్‌సిలిండర్లు, చదువుతున్న ప్రతి బిడ్డకూ తల్లికి వందనం పథకాలు అమలుజేస్తున్నామన్నారు. ఆగష్టు 15 నుంచి మహిళలకు ఉచి బస్సు ప్రయాణం అమలుచేయనున్నామన్నారు. టీడీపీ మండల అధ్యక్షుడు రాజులపాటి శ్రీనివాసరావు, మాజీ వైస్ ఎంపీపీ లింగమనేని బాబూ రావు, చక్కారాఘవులు, ఎం. శివనాగేశ్వరరావు, బొల్లా మల్లిఖార్జునరావు, ఆర్. రామాంజనేయులు, కొల్లిపర బాబి అబ్బాస్ మీర్జ్ ఆలీ తదితరులు పాల్గొన్నారు.


హనుమంతపురంలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా

పమిడిముక్కల : మండల పరిధి గ్రామాల్లో వైద్యఖర్చుల నిమిత్తం ఐదుగురికి రూ. 2,40,347 చెక్కులను ఎమ్మెల్యే వర్లకుమార్ రాజా మంగళవారం అందజేశారు. గురజాడలో మురాల మాధురికి రూ. 20వేలు, మంటాడకు చెందిన తాడికొండ సాంబశివరావుకు రూ. 85,509, ఆలానీలయ్యకు రూ. 73,122, కపిలేశ్వరపురంకు చెందిన అబ్దుల్ షబ్బీర్‌కు రూ. 31, 192, షేక్ అల్లాబక్షుకు రూ. 30,524 చెక్కులు అందజేశారు. స్థానిక నాయకులు కొల్లిపర బాబి తదితరులు పాల్గొన్నారు.

దారం మృతి బీసీ సంఘానికి తీరని లోటు

గుడివాడ, జూలై 29(ఆంధ్రజ్యోతి) :నియోజకవర్గ బీసీ సంఘం మాజీ అధ్యక్షుడు దారం నరసింహారావు మృతి తీరని లోటని బీసీ సంఘ నాయకుడు యక్కలి మణిదీప్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద బీసీ సంఘం, యక్కలి మణిదీప్ ఫ్రెండ్ సర్కిల్ ఆధ్వర్యంలో దారం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత దారం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దారం సతీమణి నాగరాణి, టీడీపీ నాయకులు గోకవరపు సునీల్, బీసీ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


భక్తులతో కిటకిటలాడుతున్న ఆలయ ప్రాంగణం

వీరాంజనేయస్వామికి పూజలు

పామర్రు,జూలై 29(ఆంధ్రజ్యోతి): జిల్లాలో ప్రసిద్ధి చెందిన దేవాలయాల్లో ఒకటిగా బాసిల్లుతున్న పామర్రు పరిధిలోని ఉంద్రపూడి - పోలవరం అడ్డ రోడ్డు వద్ద వేం చేసి ఉన్న వీరాంజనేయస్వామి దేవస్థానం శ్రావణ మంగళవారం కావడంతో భక్తులు స్వామి దర్శనం కోసం పోటెత్తారు. మహిళలు స్వామికి పాల పొంగళ్ల సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. స్వామికి ప్రత్యేక ఆకు పూజలు, సింధూర అర్చనలు చేశారు. ఆలయ ప్రధాన అర్చకుడు అచార్యులు, పణి, సుబ్బారావు, శర్మ ప్రత్యేక పూజాధికాలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ అధికారి ఎస్‌విప్రసాద్‌రావు పర్యవేక్షించారు.

గుడివాడ సమగ్రాభివృద్ధే లక్ష్యం

● ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

గుడివాడ, జూలై 29(ఆంధ్రజ్యోతి) : గుడివాడ పట్టణ అభివృద్ధికి రూ.8కోట్లతో పలు అభివృద్ధి పనులు చేపట్టనున్నట్టు, గుడివాడ సమగ్ర అభ్యున్నతే తన లక్ష్యమని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. మంగళవారం స్థానిక ప్రజావేదికలో మున్సిపల్ అధికారులతో సమీక్షా సమావేశంనిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో పారిశుధ్య నిర్వహణ మెరుగుపరచడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. సురక్షిత తాగునీటి సరఫరా వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజాసమస్యలను పరిష్కరించడంలో తీసుకోవలసిన చర్యలపై మున్సిపల్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఇటీవల మంజూరైన క్రిటికల్ ఇన్ఫ్రాస్ట్రెక్చర్ ఇంప్రూవ్‌మెంట్ ప్రోగ్రాం నిధులు రూ.8కోట్లతో పట్టణంలో చేపట్టనున్న అభివృద్ధి పనులను అధికారులు వివరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సదరు నిధులతో పట్టణంలో రహదారులకు రూ.3.18కోట్లు, డ్రెయిన్‌లకు రూ.3.25కోట్లు, పార్కుల అభివృద్ధికి రూ.1.17కోట్లు కేటాయించినట్లు తెలిపారు. రూ.40లక్షలతో టిడ్కో కాలనీలో నీటిసమస్య పరిష్కారానికి బోర్లు వేయనున్నట్లు పేర్కొన్నారు. సాంకేతిక అనుమతుల కోసం ఇప్పటికే సీఆర్‌డీఏకు ప్రతిపాదనలు పంపామన్నారు. అనుమతులు మంజూరైన మూడు వారాలు లోపుగానే అభివృద్ధి పనులన్నీ ప్రారంభమవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సింహాద్రి మనోహర్, ఎం.ఇ ఏ.ఎస్.ఎన్ ప్రసాద్, డీఈలు సతీష్‌చంద్ర, వరప్రసాద్, శివాజీ, తదితరులు పాల్గొన్నారు.


అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెనిగండ్ల

రైతులకు సబ్సిడీపై ఎరువులు అందించాలి

● ఎంపీపీ ఇందిర

కూచిపూడి, జూలై 29 (ఆంధ్రజ్యోతి): సహకార సంఘాల ద్వారా రైతులకు సబ్సిడీపై ఎరువులు అందించాలని వేములమడ ఎంపీటీసీ సమ్మెట ఆంజనేయులు, కోసూరు సర్పంచ్ పెనుమూడి రమేష్ అధికారులను కోరారు. మొవ్వ మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ కొండేటి ఇందిర అధ్యక్షతన మంగళవారం జరిగింది. డీఏపీ, యూరియా రైతులకు అందుబాటులో లేకపోవటం వల్ల వారు ఇబ్బందులు పడుతున్నారని, ఎరువులను రైతులకు సక్రమంగా అందించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. దమ్ము ట్రాక్టర్లు రహదారులపై తిరగటం వల్ల రహదారులు పాడైపోవటమే కాకుండా తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. అధికారులు తగు చర్యలు తీసుకోవాలని జడ్పీ కో-ఆప్షన్ సభ్యులు వేమూరి పరిశుద్ధ రాజు అధికారులను కోరారు.


ఎరువుల కొరతపై వ్యవసాయ శాఖ అధికారిని ప్రశ్నిస్తున్న ఎంపీటీసీ ఆంజనేయులు

పెడసనగల్లు పంచాయతీ పరిధిలోని ధర్మాపురంలో శ్మశాన వాటిక అభివృద్ధిపర్చాలని సర్పంచ్ అన్నామణి అధికారులను కోరారు. ఈ సమావేశానికి పలువురు అధికారులు గైర్హాజరయ్యారు. ఎంపీటీసీలు, సర్పంచ్‌లు నామమాత్రంగా హాజరుకావటంతో సమావేశాన్ని మమ అనిపించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రాజులపాటి పార్వతీ, ఇంచార్జ్ ఎంపీడీవో శ్రీనివాస్ పాల్గొన్నారు.

పింఛన్లు సకాలంలో మంజూరు చేయాలి

● ఎంపీడీవో జె.విమాదేవి

పెదపారుపూడి, జూలై 29 (ఆంధ్రజ్యోతి): బదిలీపై మండలానికి వచ్చిన సచివాలయ సహాయకులు ఆగస్టు 1న ఎన్టీఆర్ భరోసా పింఛన్లను రెండు రోజుల ముందుగానే వారికి మ్యాప్ చేసిన ఇళ్లను సందర్శించి పెన్షన్‌దారులను పరిచయం చేసుకోవాలని పెదపారుపూడి ఎంపీడీవో జె.విమాదేవి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని పంచాయతీ కార్యదర్శులు , సచివాలయ సిబ్బందితో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముందుగా ఇళ్ల రూట్ మ్యాప్ వేసుకుని సందర్శించటంతోపాటుగా పెన్షన్‌దారులను పరిచయం చేసుకోవాలన్నారు. 1వ తేదీ ఉదయం 6.30 గంటలకు ఖచ్చితంగా ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అనంతరం మండలంలో ఖాళీ డిజిటల్ అసిస్టెంట్స్ ప్లేస్‌లో నియమించబడిన ఇంచార్జ్‌లకు శిక్షణ ఇచ్చామన్నారు. చినపారుపూడి డిజిటల్ అసిస్టెంట్ విజయ్ ట్రైనర్‌గా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో వంగా శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ బేగం, జూనియర్ అసిస్టెంట్ స్వరూప్, టైపిస్ట్ ఏసుబాబు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సహాయకులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంపీడీవో జె.విమాదేవి

రైతుల చొరవతో పూడికతీత పనులు

పమిడిముక్కల, జూలై 29 (ఆంధ్రజ్యోతి) : తాడంకి బాడవ పొలాల్లో ముంపునకు గురైన వరి పొలాలను కాపాడుకునేందుకు రైతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ప్రొక్లెయిన్ ఏర్పాటుచేసుకుని మురుగు పోయేలా కాల్వ పూడిక తీయించే పనులకు శ్రీకారం చుట్టారు. ఇటీవల కురిసిన వర్షాలకు తాడంకి, గోపువానిపాలెం పరిధి బాడవపొలాల్లో నీరు నిలిచి వరినాట్లు ముంపునకు గురై రైతులు నష్టపోయారు. మురుగు కాల్వలు, బోదెలు పూడికతీతకు నోచుకోక పోవడం అధిక వర్షాలకు పొలాల్లో నీరు నిలిచి ముంపునకు గురై పంటలు నష్టపోతున్న పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో రైతులు ముందుకువచ్చి ప్రొక్లెయిన్‌తో కాల్వ పూడిక పనులు చేపట్టారు. ముంపునకు గురై వరినాట్లు కుళ్లిపోయాయని వ్యయ, ప్రయాసల కోర్చి తిరిగి నాటు వేయవలసిన పరిస్థితులు ఏర్పడ్డాయని రైతులు ఆందోళన చెందుతున్నారు.


తాడంకి బాడవలో పూడిక తీస్తున్న ఎక్సకవేటర్

పవర్‌లిఫ్టర్ అజయ్‌కు స్వర్ణ పతకం



గుడివాడ, జూలై 29 (ఆంధ్రజ్యోతి) : అమరావతి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో సీనియర్ విభాగంలో స్థానిక గుడ్‌మెన్‌పేటకు చెందిన ముద్ద అజయ్‌దేవన్ 74 కేజీల కేటగిరిలో 415 కేజీల బరువునెత్తి బంగారు పతకాన్ని సాధించాడు. గుంటూరు జిల్లా రేవేంద్రపాడు జిల్లా పరిషత్ పాఠశాలలో సోమవారం జరిగిన పోటీల్లో అజయ్ స్వర్ణ పతకాన్ని సాధించడం పట్ల పలువురు అభినందించారు.

స్మార్ట్ మీటర్లు నిలుపుదల చేయాలి

కూచిపూడి: ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో కాజ గ్రామంలో స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని, షాపులకు బిగించిన ఆదాని స్మార్ట్ మీటర్లను తొలగించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు శీలం నారాయణరావు డిమాండ్ చేశారు. స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని కోరుతూ మంగళవారం ఇంటింటికి తిరిగి ముఖ్యమంత్రికి సమర్పించే అర్జీపై ప్రజలతో సంతకాల సేకరణ చేయించారు. కృష్ణా జిల్లా చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు నారాయణరావు, తదితరులు పాల్గొన్నారు.

గుడివాడ : రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ విద్యుత్ స్మార్ట్‌మీటర్‌లను వినియోగదారుల అనుమతి లేకుండా బిగించవద్దని ఇచ్చిన ఆదేశాలను తక్షణమే అమలు చేయాలని సీపీఎం పట్టణ కార్యదర్శి ఆర్‌సీపీ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక సుందరయ్యభవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాలకు, వర్తక సంఘాలకు మాత్రమే స్మార్ట్‌మీటర్‌లను పెట్టమన్నామని చెప్పడం మోసపూరితమన్నారు. సీఐటీయూ నాయకులు రేపాని కొండ , సమరం తదితరులు పాల్గొన్నారు.

హెల్మెట్ వినియోగం తప్పనిసరి

గుడివాడ : ప్రతి ద్విచక్రవాహనదారులు ఖచ్చితంగా హెల్మెట్‌ను ధరించాలని ట్రాఫిక్ ఎస్సై నాగరాజు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక నాగవరప్పాడు సెంటర్‌లో హెల్మెట్ వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని, హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడిపితే జరిగే ప్రమాదాలు జరిగినప్పుడు వచ్చే కష్టాల గురించి, ఆర్థిక నష్టాల గురించి వివరంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రామచంద్రరావు, ట్రాఫిక్ బ్లూకోర్ట్ కానిస్టేబుల్ నాగరాజు సిబ్బంది పాల్గొన్నారు.

పల్లెల్లో ప్రశాంత వాతావరణానికి సహకరించాలి

● డీఎస్పీ ధీరజ్ వినీల్

పమిడిముక్కల, జూలై 29 (ఆంధ్రజ్యోతి) : పల్లెల్లో ఏవిధమైన అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణానికి అందరూ సహరించాలని గుడివాడ డీఎస్పీ ధీరజ్ వినీల్ అన్నారు. మర్రివాడలో సోమవారం రాత్రి పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులనుద్దేశించి మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, సైబర్ నేరాల పట్ల అప్రమత్తత అసవరమన్నారు. ఏదైనా సంఘటన జరిగిన వెంటనే పోలీసులకు సమచారం అందించాలన్నారు. , పమిడిముక్కల సీఐ వై.చిట్టిబాబు, ఎస్సై బి.శ్రీను పాల్గొని పల్లె నిద్రచేశారు.

గుడివాడ రూరల్ : చిన్నారుల రక్షణ, శాంతిభద్రతకు అత్యంత ప్రాముఖ్యతనిస్తున్నట్లు రూరల్ సీఐ సోమేశ్వరరావు అన్నారు. సోమవారం రాత్రి మల్లాయిపాలెంలో పల్లె నిద్ర కార్యక్రమం సీఐ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తున్నామని తెలిపారు. యువత సక్రమ మార్గంలో వెళ్లటానికి అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై చంటిబాబు, పాల్గొన్నారు.


మాట్లాడుతున్న డీఎస్పీ ధీరజ్ వినీల్

యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

కూచిపూడి, జూలై 29 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని, డ్రగ్స్ రహిత సమాజం కోసం కృషి చేయాలని కూచిపూడి ఎస్సై కె.ఎన్.విశ్వనాథ్ తెలిపారు. పెడసనగల్లు జడ్పీ పాఠశాలలో డ్రగ్స్ వాడకం వల్ల కలిగే అనర్థాలు వివరిస్తూ పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థి దశ నుంచే మంచి లక్షణాలు పెంపొందించుకుంటూ మంచి పౌరులుగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూచిపూడి పోలీస్ స్టేషన్ రైటర్ రమేష్, పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం

గుడివాడ : స్థానిక ఆటోనగర్ 2వ రోడ్డులో హైడ్రాలిక్ పైప్ పనులు ముగించుకుని ఇంటికి వెళుతుండగా ప్రమాదానికి గురైన స్థానిక 28వ వార్డు వాంబేకాలనీకి చెందిన షేక్ రమీజ్‌కు మంగళవారం ది గుడివాడ ఇండస్ట్రీయల్ అండ్ ఆటోమొబైల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో రూ.10వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ గౌరవాధ్యక్షుడు టి.లక్ష్మణరావు, అధ్యక్షుడు అబ్దుల్ హమీద్, ప్రధాన కార్యదర్శి అబ్దుల్ ఖుద్దూస్, ఉపాధ్యక్షుడు ఆంజనేయులు, నాయకులు విజయ్‌కుమార్, మోహీద్దీన్, రషీద్‌బేగ్, రాంబాబు, కల్వకుంట నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

యూరియా అందించాలని రైతుల ఆందోళన

తోట్లవల్లూరు : పంటలకు కీలకమైన దశలో యూరియా అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారని జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు కె శివ నాగేంద్రం అన్నారు. తోట్లవల్లూరు తహసీల్దార్ కార్యాలయం వద్ద మంగళవారం యూరియా కొరతను నివారించాలని ఆందోళన నిర్వహించారు. పీఏసీఎస్‌ల వద్ద రైతులకు యూరియా అందటం లేదని, దాంతో బ్లాక్ మార్కెట్‌లో అధిక ధరలకు కొనాల్సిన దుస్థితి ఏర్పడిందని శివ నాగేంద్రం అన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి యూరియాను అందించేందుకు చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఆందోళన అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కె కొండలబాబు, ఈ డేవిడ్‌రాజు, జె ఏసేబు, ఎ శ్రీను పాల్గొన్నారు.

సేంద్రియ వ్యవసాయంతో అధిక దిగుబడులు


గుడివాడ రూరల్‌లో..

● వ్యవసాయధికారి బోలెం అనంతలక్ష్మి

గుడివాడ రూరల్, జూలై 29 (ఆంధ్రజ్యోతి): రైతులు రసాయనిక ఎరువులను ఎక్కువగా పొలాల్లో చల్లవద్దని, సేంద్రియ వ్యవసాయంతోనే అధిక దిగుబడులు సాధించొచ్చని మండల వ్యవసాయధికారిణి బోలెం అనంతలక్ష్మి అన్నారు. మంగళవారం పర్నాస, కల్వపూడి అగ్రహారం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. పర్నాస మాజీ సర్పంచ్ పల్లపోతు వీరబసవయ్య, వీఏఏ ఆమోసు, పాల్గొన్నారు.

పామర్రు: వరిపైరుకు నష్టంకలిగించే కలుపు నివారణ చర్యలు సకాలంలో రైతులు తీసుకోకపోతే పంటదిగుబడులు తగ్గడంతోపాటు రైతులకు ఆదాయం తగ్గే అవకాశం ఉంటుందని పామర్రు మండల వ్యవసాయాధికారిణి వి.శివనాగరాణి అన్నారు. మండల పరిధిలోని పామర్రు, జుజ్జవరం గ్రామాల్లో మంగళవారం పొలంపిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు ఖరీఫ్ సాగులో పంటకు నష్టం కలిగించే కలుపు నివారణ చర్యలపట్ల వ్యవసాయశాఖ అందించే సూచనలు, సలహాలను తప్పక పాటించాలన్నారు.


పామర్రులో..

ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కోసం సంప్రదించాల్సిన నెంబర్లు
✆ 99854 09737, 99854 11610

ఆంధ్రజ్యోతి దినపత్రిక కావాల్సిన వారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు
✆ సర్క్యులేషన్ మేనేజర్ 9985411604,
డీజీఎం : 9885821929, జీఎం : 99854 11234

ఆంధ్రజ్యోతి డైలీ క్లాసిఫైడ్స్ DAILY CLASSIFIEDS

GOLD FINANCE
» బంగారం కొనబడును, బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకు తీసుకుంటాం. (స్పాట్ క్యాష్) సంప్ర :88024 89999
AJB-209460

లీజు / అద్దెకు
» శ్రీ అవినాష్, లాడ్జి, 2వ లైను, 4వ క్రాస్ రోడ్డు, జవహర్ ఆటోనగర్, విజయవాడ రన్నింగ్‌లో ఉన్న లాడ్జి 9 రూములు, హాల్, ఫర్నిచర్, టీవీలతో సహా సంప్ర: ✆ 99519 01540
AJB-235726

WANTED
» DTDC, భవానీపురం ఏరియాలో పనిచేయుటకు కొరియర్ బాయ్స్ కావలెను. పార్ట్ టైమ్ (లేదా) ఫుల్ టైమ్ ఎవరైనా అప్లయ్ చేయవచ్చు. శాలరీ: 8500/- to 14000/-. ✆ 92995 52535
AJB-235580

EDUCATION
» PRABHAS COLLEGES, VJA: DIST / ONLINE: MBA, MCA, MA, M.COM, M.Sc., BCA, BBA, B.Sc., BA, ADMS. L.Dt.: 10-8-2025, Ph:99634 72800, 99634 72819, 94935 32525
AJB-70

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
ప్రతి అవసరానికి - వేగవంతమైన ఫలితం
GST 5% Extra
REAL ESTATE | SITUATION VACANT | TO LET | AUTOMOTIVE | COMPUTERS | HEALTH CARE | EDUCATION | ENTERTAINMENT
రూ. 220/- కలర్ 30% EXTRA
మచిలీపట్నం : 99854 11610, గుడివాడ : 99854 09737, చల్లపల్లి : 99854 11331, మైలవరం : 99854 00421, నందిగామ : 99854 11620, నూజివీడు : 99854 02464, తిరువూరు : 99854 09207, ఉయ్యూరు, పామర్రు : 99854 09737



ఆంధ్రజ్యోతి
ఆంధ్రజ్యోతి బిల్డింగ్స్, సర్వే నెం. 70/1 & 2, వెదురుపావులూరు, ముస్తాబాద, గన్నవరం మండలం, కృష్ణాజిల్లా.
అందిస్తోంది
సిటీ / జిల్లా ప్రకటనలకు 25% డిస్కౌంట్
జోన్ ప్రకటనలకు 15% డిస్కౌంట్
మచిలీపట్నం, పెడన : 99854 11610,
చల్లపల్లి : 99854 11331, గుడివాడ : 99854 09737,
ఉయ్యూరు, పామర్రు : 99854 09737

బ్రాయిలర్ ధరలు

అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	115, 124, 135
చికెన్ విత్ స్కిన్	220
చికెన్ స్కిన్‌లెస్	230

నెక్ కోడిగుడ్డు ధర (100)
విజయవాడ జోన్ రైతు ధర రూ. 475

మండలి వెంకట కృష్ణారావు శత జయంతి చిహ్నం ఆవిష్కరణ



అవనిగడ్డ, జూలై 29 (ఆంధ్రజ్యోతి) : మాజీ మంత్రి మండలి వెంకట కృష్ణారావు శతజయంతి వేడుకల స్మారక చిహ్నాన్ని రాష్ట్ర ఉపసభాపతి రఘురామ కృష్ణంరాజు మంగళవారం ఆవిష్కరించారు. హైదరాబాద్‌లో మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్‌తో కలసి ప్రస్తుత ఉపసభాపతి రఘురామకృష్ణంరాజు చిహ్నాన్ని ఆవిష్కరించారు. దివిసీమ ఉప్పెన సహాయ కార్యక్రమాలు, ప్రపంచ తెలుగు మహాసభల చిత్రాలకు జయంతి చిహ్నంలో స్థానం కల్పించారు.



పులిగడ్డ పల్లెనిద్రలో మంగళవారం రాత్రి మాట్లాడుతున్న ఎస్పీ గంగాధరరావు, వేదికపై సీఐ యువకుమార్

నేరాల అదుపులో ప్రజల సహకారం కీలకం

● పులిగడ్డ పల్లెనిద్రలో ఎస్పీ గంగాధరరావు

అవనిగడ్డ, జూలై 29 (ఆంధ్రజ్యోతి) : నేరాల అదుపులో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని, ప్రతి ఒక్కరూ గ్రామాల్లో శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలని ఎస్పీ ఆర్.గంగాధరరావు కోరారు. అవనిగడ్డ మండలం పులిగడ్డలో మంగళవారం పోలీసుశాఖ నిర్వహించిన పల్లెనిద్ర కార్యక్రమంలో ఎస్పీ ఆర్.గంగాధరరావు పాల్గొన్నారు. పులిగడ్డ గ్రామంలో ప్రజలను కలిసి, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డీఎస్పీ టి.విద్యశ్రీ, సీఐ యువకుమార్, ఎస్సై శ్రీనివాస్, సర్పంచ్ దాసరి విజయ్ తదితరులు పాల్గొన్నారు. కొద్దిరోజుల క్రితమే పులిగడ్డలో సబ్ డివిజన్ పోలీసులు కార్డన్‌సెర్చ్ నిర్వహించగా, తాజాగా ఎస్పీ పల్లెనిద్ర కార్యక్రమానికి రావటం గ్రామంలో చర్చనీయాంశంగా మారింది.



సదస్సులో మాట్లాడుతున్న జిల్లా పరిశ్రమల కేంద్ర మేనేజర్ వెంకట్రావు

ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం

మచిలీపట్నం టౌన్, జూలై 29 (ఆంధ్రజ్యోతి) : పరిశ్రమల స్థాపనకు ఔత్సాహిక పారిశ్రామికవేతలకు ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తోందని జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ఆర్.వెంకట్రావు అన్నారు. జాతీయ చిన్న పరిశ్రమల సంస్థ, వాణిజ్య పరిశ్రమల సమాఖ్య సంయుక్తంగా ఆర్‌కె ప్యారడైజ్‌లో సూక్ష్మ చిన్న మధ్యతరహా వ్యాపారవేత్తలతో మార్కెటింగ్‌పై అవగాహన సదస్సు నిర్వహించాయి. వెంకట్రావు జ్యోతి వెలిగించి సదస్సును ప్రారంభించారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు లాభసాటి పరిశ్రమలను ఎంపిక చేసుకోవాలన్నారు. అన్ని అనుమతులు మంజూరు చేసేందుకు తమ కార్యాలయం సహకరిస్తుందన్నారు. డిజిటల్ కామర్స్ పోర్టల్ ద్వారా ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చన్నారు. ఎస్ఎస్ఐబీసీ సీనియర్ మేనేజర్ రామారావు, పరిశ్రమల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు భాస్కరరావు, నిపుణులు భాగ్యారావు, లక్ష్మి, రాజశేఖర్, ఇమిటేషన్ జ్యూయలరీ పార్కు కార్యదర్శి జితేంద్ర, అపర్ణ, రాధిక తదితరులు మాట్లాడారు.



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న జైలు సూపరింటెండెంట్ పి.రమేష్

మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

మచిలీపట్నం టౌన్, జూలై 29 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులు గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ తమ జీవితాలను ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని మచిలీపట్నం జైలు సూపరింటెండెంట్ పి. రమేష్ అన్నారు. ఆదిత్య డిగ్రీ కళాశాలలో మంగళవారం మచిలీపట్నం మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల అనర్థాలపై అవగాహనా సదస్సు నిర్వహించారు. రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి తాము సంపాదించిన సొమ్ముతో చదివిస్తున్నారని, వారి ఆశలను వమ్ము చేయవద్దన్నారు. మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు జి.కిషోర్ కుమార్ మాట్లాడుతూ, విద్యార్థులు ర్యాగింగ్ పెనుభూతానికి దూరంగా ఉండాలన్నారు. కార్యదర్శి డాక్టర్ హసీంబేగ్ మాట్లాడుతూ, విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో ముం దుకు సాగాలన్నారు. సంస్థ జాయింట్ సెక్రటరీ పి.వి.ఫణికుమార్ , ప్రిన్సిపాల్ వి.నరసింహారావు, మట్టా ప్రత్యూష తదితరులు పాల్గొన్నారు.



కానూరు పీఏసీఎస్‌లో ఎరువులు పంపిణీ చేస్తున్న గోపు సత్యనారాయణ

సహకార సంఘాల ద్వారా ఎరువుల పంపిణీ

మచిలీపట్నం టౌన్, జూలై 29 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని అన్ని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల ద్వారా ఎరువులు పంపిణీ చేస్తున్నట్లు తెలుగురైతు జిల్లా అధ్యక్షుడుఅధ గోపు సత్యనారాయణ అన్నారు. బందరు మండలం కానూరు గ్రామంలోని సహకార పరపతి సంఘం ద్వారా ఎరువుల పంపిణీ కార్యక్రమాన్ని గోపు సత్యనారాయణ మంగళవారం ప్రారంభించారు. గోపు సత్యనారాయణ మీడియాతో మాట్లాడారు. జిల్లాలో ఎక్కడా ఎరువుల కొరత లేదన్నారు. అన్ని సహకార సంఘాల్లోను యూరియా, డీఏపీ, కాంప్లెక్స్ ఎరువులు పుష్కలంగా ఉన్నాయన్నారు. పీఏసీఎస్ కార్యదర్శి శ్రీనివాసరావు, వసుశ్రీ, రామకుమార్ పాల్గొన్నారు.

రైల్వే డీన్ ఉపాధ్యాయ్‌కు పోతేపల్లి ప్రజల కృతజ్ఞతలు



మచిలీపట్నం టౌన్, జూలై 29 (ఆంధ్రజ్యోతి) : పోతేపల్లిలో భారీ వర్షాల సమయంలో తరచూ ముంపునకు గురవుతున్న ప్రాంతానికి ఎట్టకేలకు విముక్తి కలిగింది. రైల్వేట్రాక్ పక్కన డ్రైనేజీ నిర్మాణానికి దక్షిణ మధ్య రైల్వే డీన్ ఉపాధ్యాయ్ అనుమతులు మంజూరు చేశారు. ఉపాధ్యాయ్‌ను మంగళవారం బందరు టీడీపీ క్లస్టర్ కన్వీనర్ తలారి సోమశేఖర్, బందరు టీడీపీ రూరల్ ప్రధాన కార్యదర్శి కాటం మధు, ఉల్లిపాలెం టీడీపీ నాయకులు కమ్మిలి మధు, కాగిత శేషు, పామర్తి వీరబాబు, చిన్నిలు కలసి కృతజ్ఞతలు తెలిపారు.



నేలకొండపల్లిలో కరపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్



రామానగరం దళితవాడలో పర్యటిస్తున్న టీడీపీ నేత బొబ్బా గోవర్ధన్



లింగారెడ్డిపాలెంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో టీడీపీ నేతలు

ప్రజల జీవన ప్రమాణం పెంపునకు కృషి

పెడన రూరల్, జూలై 29 (ఆంధ్రజ్యోతి) : ప్రజల జీవన ప్రమాణాలు పెంపు లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే కాగి త కృష్ణప్రసాద్ అన్నారు. పెనుమల్లి, నేలకొండపల్లి, పుల్లపాడు గ్రామాలో కూటమి నాయకులతో కలిసి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గణపతి దేవాలయంలోనూ, తాళ్లమ్మ తల్లి దేవాలయంలోనూ పూజలు జరిపారు. యువత బాణాసంచా కాల్పి డప్పుల వాయిద్యంతో కృష్ణప్రసాద్‌కు స్వాగతం పలికారు. జడ్పీటీసీ అర్జా నగేష్, శలపాటి ప్రసాద్, శీరం ప్రసాద్, ఊచ వెంకయ్య, అంకెం వెంకటేశ్వరరావు, సమ్మెట రాంబాబు. కూటమి నాయకులు పాల్గొన్నారు. **మచిలీపట్నం టౌన్** : బందరు నియోజ కవర్గంలో మంగళవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ముమ్మరంగా జరిపారు. మచిలీపట్నం నగరంతో పాటు గ్రామాల్లో టీడీపీ నాయకులు ప్రజల వద్దకు వెళ్లి ఏడాదిగా జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఉల్లిపాలెంలో కమ్మిలి మధు, 40వ డివిజన్‌లో నాగబాబు, ఈడేపల్లిలో వేముల బుజ్జి తదితరులు పాల్గొన్నారు. ఏడాదిగా కూటమి ప్రభుత్వం అమలుచేసిన సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. **చల్లపల్లి** : మండలంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ముమ్మరంగా జరుగుతోంది. మంగళవారం చల్లపల్లి, రామానగరం దళితవాడల్లో కార్యక్రమం జరిగింది. టీడీపీ సీనియర్ నేత బొబ్బా గోవర్ధన్ రామానగరంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని టీడీపీ నేతలతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పనితీరు అడిగి తెలుసుకు



నాగాయలంక రాజేశ్వరీ కాలనీలో..



రామకోటిపురంలో సుపరిపాలనలతో తొలి అడుగు..

న్నారు. చల్లపల్లి దళితవాడలో టీడీపీ నేతలు ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను అందజేశారు. మండల టీడీపీ అధ్యక్షుడు మోర్ల రాంబాబు, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, ఎంపీటీసీ సభ్యులు పైడిపాముల స్వప్న, మాలెంపాటి శ్రీనివాసరావు, షేక్ నబీషోరి, క్లస్టర్ ఇన్‌ఛార్జిలు మోర్ల శివ, మల్లంపల్లి శివరామకృష్ణ, నేతలు మాచవరపు ఆదినారాయణ, గొరిపర్తి సుబ్బారావు, రావి చిట్టి, కొడాలి మురళి, మోర్ల ప్రసాద్, తాతా ప్రదీప్, మేడికొండ విజయ్, రవిబాబు, ముఖర్జీ, అడుసుమిల్లి మధు, కొక్కిలిగడ్డ నవీన్, కోట సత్యనారాయణ, షేక్ సిలార్, బి.కనకదుర్గ, నజరానా, రాజేంద్ర, డేవిడ్ తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు. **మోపిదేవి** : కె.కొత్తపాలెం, పెదప్రోలు గ్రామాల్లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని టీడీపీ నాయకులు నిర్వహించారు. టీడీపీ నేతలు బొబ్బా గోవర్ధన్ ముఖ్యఅతిథిగా పాల్గొని కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివరించారు. టీడీపీ మండల అధ్యక్షులు నడకుదుటి జనార్ధనరావు, రావి రత్నగిరి, చందన రంగారావు, చందన అనిల్, మేడికొండ విజయ్, దుట్టా ఠాగూర్, బల్లా సీతారామ ప్రసాద్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. **అవనిగడ్డ రూరల్** : కూటమి ప్రభుత్వంలోనే దివిసీమ సమగ్రాభివృద్ధి సాధిస్తుందని దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు అన్నారు. రామకోటిపురంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. సంక్షేమ పథకాలను గ్రామస్థులకు వివరించారు. టీడీపీ నేతలు కర్రా సుధాకర్, ఘంటసాల రాజమోహనరావు, వినయ్, మండలి రామ్మోహనరావు, బొప్పన నందనం, వద్దండి రామారావు, బొప్పన బాబ్జీ, కాశీవిశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. **కోడూరు** : కూటమి ప్రభుత్వ సూపర్ సిక్స్ పథకాలపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని మండల టీడీపీ అధ్యక్షులు బండే శ్రీనివాసరావు అన్నారు. లింగారెడ్డిపాలెం గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కడవకొల్లు నాంచారయ్య, కొక్కిలిగడ్డ జాన్ విల్సన్, మహమ్మద్ ఇమ్రాన్, యూనిట్ క్లస్టర్ ఇంచార్జ్‌లు పాల్గొన్నారు. **నాగాయలంక** : రాష్ట్ర సమగ్రాభివృద్ధి, పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని టీడీపీ సీనియర్ నాయకులు బొబ్బా గోవర్ధన్, ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు అన్నారు. నాగాయలంకలోని రాజేశ్వరి కాలనీలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు. టీడీపీ నేతలు మండవ బాలవర్థిరావు, కైతేపల్లి అంకాలు, రేమాల బాబురావు, నాయుడు తాతారావు, లంకే శ్రీనివాస్, కర్రి కృష్ణమూర్తి, అమలరాజు, బందెల బాబురావు, మేడికొండ విజయ్, మండవ రాజీవ్, బందెల బాబీ తదితరులు పాల్గొన్నారు.



పెనుమల్లిలో తరగతి గదులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్

నాణ్యమైన విద్య అందిస్తాం : ఎమ్మెల్యే కాగిత

పెడన రూరల్, జూలై 29 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు మెరుగుపర్చి నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యమని ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. పెనుమల్లి ఉన్నత పాఠశాలలో రూ.60 లక్షలతో నిర్మించిన ఆరు అదనపు తరగతి గదులను మంగళవారం ఆయన ప్రారంభించారు. తల్లికి వందనం అందిందా లేదా అని తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు. బల్లలు లేకపోవటంతో పూర్వ విద్యార్థులు చిల్లిముంత నాగేంద్ర, మణికంఠ రూ. 20 వేలు కృష్ణప్రసాద్ ద్వారా విద్యాకమిటీకి అందజేశారు. వసతుల కల్పనకు నిధులు మంజూరు చేయిస్తానని కృష్ణప్రసాద్ హామి ఇచ్చారు. జడ్పీటీసీ సభ్యుడుఅర్జా నగేష్, శలపాటి ప్రసాద్, శీరం ప్రసాద్, ఊచ వెంకయ్య, డీవైఈఓఏబి శేఖర్‌సింగ్, ఇన్‌చార్జి ఎంపీడీవో శివప్రసాద్, యంఈవో హరనాథ్, నాయకులు పాల్గొన్నారు.



విత్తనాల దుకాణం తనిఖీ చేస్తున్న విజిలెన్స్ ఏడీ కిరణ్‌కుమార్, ఏవో మురళీకృష్ణ

విత్తనాలు, ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

చల్లపల్లి, జూలై 29 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల దుకాణాలను విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్, వ్యవసాయశాఖ అధికారులు మంగళవారం తనిఖీ చేశారు. చల్లపల్లి, మంగళాపురం తదితర గ్రామాల్లో విజిలెన్స్ ఏడీ వి.కిరణ్‌కుమార్, ఎస్సై టి.కృష్ణసాయి, చల్లపల్లి ఏవో కె.మురళీకృష్ణతో కలిసి తనిఖీలు నిర్వహించారు. రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి స్టాకును సరిచూశారు. రెండు దుకాణాల్లో విత్తనాలు, ఎరువుల విక్రయాలకు సంబంధించి రికార్డుల నిర్వహణ సరిగా లేదని గుర్తించారు. వ్యత్యాసాలను గుర్తించిన విజిలెన్స్ అధికారులు రూ.3.33 లక్షల విలువైన విత్తనాలను, రూ.43 వేల విలువైన ఎరువుల విక్రయాలను నిలుపుదల చేశారు. చల్లపల్లి, మంగళాపురం దుకాణాల యజమానులపై 6ఎ కేసులు నమోదు చేయనున్నట్లు ఏవో మురళీకృష్ణ వివరించారు.

స్మార్ట్‌మీటర్లకు వ్యతిరేకంగా ఆందోళన 5న : అడ్డాడ

చల్లపల్లి, జూలై 29 (ఆంధ్రజ్యోతి) : స్మార్ట్‌మీటర్లు రద్దుచేయాలని కోరుతూ ఆగస్టు 5వ తేదీన తలపెట్టిన ఆందోళనను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్‌బాబు ప్రజలకు పిలుపునిచ్చారు. వామపక్ష పార్టీల నేతలు మంగళవారం చల్లపల్లిలోని వర్తక, వాణిజ్య, వ్యాపారసంఘాల ప్రతినిధులను కలిసి కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రసాద్‌బాబు మాట్లాడుతూ స్మార్ట్‌మీటర్ల బిగింపు కారణంగా ప్రజలపై భారం పడుతుందన్నారు. హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ, యద్ధనపూడి మధు, పరుచూరి జనార్ధన్, మహమ్మద్ కరీముల్లా, మీర్ రిజ్వాన్, వరదా హరిగోపాల్, గోగినేని రత్తయ్య తదితరులు పాల్గొన్నారు. తొలుత సీపీఎం నేతలు మాజేరులో పర్యటించి స్మార్ట్‌మీటర్ల ఉద్యమంలో పాల్గొనాల్సిందిగా ప్రజలకు విజ్ఞప్తిచేశారు. కార్యక్రమంలో సీపీఐ నేత తలుపుల సుబ్బారావు, వేముల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

స్థలాల క్రమబద్ధీకరణకు అవకాశం

పెడన, జూలై 29 (ఆంధ్రజ్యోతి) : ఆంధ్రప్రదేశ్ లే అవుట్ రెగ్యులైజేషన్ స్కీంకు సవరణలు చేస్తూ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్ ఉత్తర్వులు జారీ చేసిందని పెడన మునిసిపల్ కమిషనర్ ఎల్. చంద్రశేఖరరెడ్డి తెలిపారు. ఈ సవరణలతో అనధికార లే అవుట్లలోని ప్లాట్‌లు, అనధికార స్థలాలు కొనుగోలు చేసిన వారు వాటిని క్రమబద్ధీకరించుకోవచ్చన్నారు. ఈ ఏడాది జూన్ 30కి ముందు పెడన మునిసిపాలిటీలో అనధికార లే అవుట్లలోని ప్లాట్‌లు, అనధికార స్థలాలు కొనుగోలు చేసిన వారు వాటి క్రమబద్ధీకరణకు 90 రోజుల్లోపు పురపాలక సంఘ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

వరద నేపథ్యంలో యంత్రాంగం అప్రమత్తం

అవనిగడ్డ, జూలై 29 (ఆంధ్రజ్యోతి) : పులిచింతల నుంచి విడుదల చేసిన 65 వేల క్యూసెక్కుల నీరు బుధవారం నాటికి దిగువ ప్రాంతాలకు చేరుకుంటాయనే హెచ్చరికలతో యంత్రాంగం అప్రమత్తమైంది. కృష్ణానదీ పరీవాహక ప్రాంతాల రెవెన్యూ యంత్రాంగానికి సమాచారం అందించి శ్రీకాకుళం, నడకుదురు, బొబ్బర్లంక, కె.కొత్తపాలెం, పులిగడ్డ, ఎడ్లంక, నాగాయలంక రేవుల వద్ద భద్రతా ర్పాట్లు చేయాలని ఆదేశించారు. అన్నిచోట్ల కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు అవనిగడ్డ తహసీల్దార్ నాగమల్లేశ్వరరావు తెలిపారు. రాబోయే మూడు రోజుల్లో దాదాపు మూడు లక్షల క్యూసెక్కుల వరద దివి ప్రాంతానికి చేరుకుంటుందన్న సమాచారంతో గ్రామాల్లో ప్రజలను అప్రమత్తం చేస్తున్నట్లు తహసీల్దార్ చెప్పారు.

ప్రజారోగ్యం కార్పొరేట్ సంస్థల చేతుల్లో పెట్టొద్దు

మచిలీపట్నం టౌన్, జూలై 29 (ఆంధ్రజ్యోతి) : కొత్తగా వచ్చే వైద్య కళాశాలలను పీ-4 విధానంలో నిర్వహించడం వల్ల ప్రజారోగ్యం కార్పొరేట్ సంస్థల చేతుల్లోకి వెళ్ళిపోతుందని ప్రజారోగ్య వేదిక రాష్ట్ర కన్వీనర్ కామేశ్వరరావు ఆందోళన వ్యక్తం చేశారు. మచిలీపట్నం ఈశ్వర్ రెసిడెన్సీలో ప్రజారోగ్య వేదిక ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి సదస్సు నిర్వహించారు. కామేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రభుత్వ ఖజానాలో నిధులు లేకపోవడంతో ప్రభుత్వం చేపట్టే ప్రజా సంక్షేమ కార్యక్రమాలను పీ-4 పద్ధతిలో కొనసాగించేందుకు చూస్తోందన్నారు. స్విట్జర్లాండ్, సింగపూర్‌లోని ఆసుపత్రులన్నీ ప్రభుత్వం ఆధీనంలో ఉన్నాయన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 200 పడకల మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మించి, పీ-4లో నిర్వహిస్తామనడం వైద్య రంగాన్ని ప్రైవేటు పరం చేయడమేనన్నారు.

పెడన కౌన్సిల్ అత్యవసర సమావేశం నేడు

పెడన, జూలై 29 (ఆంధ్రజ్యోతి) : పెడన మునిసిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం బుధవారం ఉదయం 11 గంటలకు జరుగుతుందని కమిషనర్ ఎల్. చంద్రశేఖరరెడ్డి తెలిపారు. చైర్‌పర్సన్ కటకం నాగకుమారి అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో అజెండాలోని 16 అంశాలపై చర్చించి నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

రెడ్‌క్రాస్ సాధారణ సమావేశం రేపు

మచిలీపట్నం టౌన్, జూలై 29 (ఆంధ్రజ్యోతి) : జిల్లా రెడ్‌క్రాస్ సాధారణ సమావేశం ఈనెల 31న ఉదయం 10.30 గంటలకు జిల్లా పరిషత్ సమావేశపు హాలులో జరుగుతుందని జిల్లా రెడ్‌క్రాస్ కార్యదర్శి శంకరనాథ్ తెలిపారు. ఈ సమావేశానికి జిల్లాలోని రెడ్‌క్రాస్ ప్యాట్రన్, వైస్ ప్యాట్రన్, జీవిత సభ్యు లు, అసోసియేట్ జీవిత సభ్యులు హాజరు కావాలని కోరారు. ఇన్‌చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ అధ్యక్షతన జరిగే సమావేశంలో పలు నిర్ణయాలు తీసుకుంటారన్నారు.

పంచాయతీలో పారిశుధ్యం మెరుగు పడాలి

గూడూరు, జూలై 29 (ఆంధ్రజ్యోతి) : చెత్త సేకరించే పారిశుధ్య సిబ్బందికి తడి, పొడిచెత్త వేర్వేరుగా ఇవ్వాలని డివిజనల్ పంచాయతీ అధికారి ఎండి రజావుల్లా అన్నారు. గూడూరు మండలం ఆకులమన్నాడు గ్రామ పంచాయతీలో మంగళవారం పర్యటించారు. గ్రామంలో ఇంటింటికీ వెళ్లి చెత్త సేకరణ గురించి గ్రామస్థులను అడిగి తెలుసుకున్నారు. తడి, పొడి చెత్త గురించి అవగాహన కల్పించారు. సంపద తయారీ కేంద్రాన్ని సందర్శించి పంచాయతీ కార్యదర్శికి పలు సూచనలు చేశారు. సర్పంచ్ రఫీ, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

భావదేవరపల్లిలో నాగ పంచమి పూజలు

నాగాయలంక, జూలై 29 (ఆంధ్రజ్యోతి) : భావదేవరపల్లి గ్రామంలో గణపతి అన్నపూర్ణ సమేత కాశీవిశ్వేశ్వరస్వామి దేవస్థానంలో మంగళవారం నాగ పంచమి సందర్భంగా విశేష పూజలు జరిపారు. నాగ విగ్రహాలకు అర్చకులు శర్మ ఆధ్వర్యంలో భక్తులు పూజలు చేసి పాలాభిషేకాలు చేశారు. భక్తులు విరివిగా దర్శించుకోగా, తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. ఆలయ ధర్మకర్త పూషడపు నిరంజన్ రావు పర్యవేక్షించారు.

వెంకటరత్నంకు టీడీపీ నాయకుల నివాళి

నాగాయలంక, జూలై 29 (ఆంధ్రజ్యోతి) : టీడీపీ నాయకుడు సైకం విజయ్ భాస్కర్ తల్లి వెంకటరత్నం దశదిశకర్మ మంగళవారం ఏటిమొగలో నిర్వహించారు. బొబ్బా గోవర్ధన్, కొల్లూరి వెంకటేశ్వరరావు, మాజీ చైర్మన్లు మండవ బాలవర్థిరావు, తుంగల కోటేశ్వరరావు, టీడీపీ జిల్లా కార్యదర్శి లకనం నాగాంజనేయులు, మండల పార్టీ అధ్యక్షులు మెండు లక్ష్మణరావు, ఏఎంసీ డైరెక్టర్లు ఉప్పల ప్రసాద్, విశ్వనాథపల్లి సోమేశ్వరరావు హాజరై వెంకటరత్నం చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కూటమి నాయకులు రేవు సువర్ణరాజు, అవనిగడ్డ వెంకటేశ్వరరావు, నాగిడి తాతారావు, కె.శ్రీనివాసరావు, తమ్ము తాతారావు, ఏటిమొగ మాజీ సర్పంచ్‌లు కె.కృష్ణారావు, సైకం అర్జునరావు తదితరులు పాల్గొన్నారు.



ఆంధ్రజ్యోతి
డైలీ క్లాసిఫైడ్స్ DAILY CLASSIFIEDS

GOLD FINANCE
» బంగారం కొనబడును, బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకు తీసుకుంటాం. (స్పాట్ క్యాష్) సంప్ర :88024 89999
AJB-209460

WANTED
» DTDC, భవానీపురం ఏరియాలో పనిచేయుటకు కొరియర్ బాయ్స్ కావలెను. పార్ట్ టైమ్ (లేదా) ఫుల్ టైమ్ ఎవరైనా అప్లయి చేయవచ్చు. శాలరీ: 8500/- to 14000/-. ✆ 92995 52535
AJB-235580

EDUCATION
» PRABHAS COLLEGES, VJA: DIST / ONLINE: MBA, MCA, MA, M.COM, M.Sc., BCA, BBA, B.Sc., BA, ADMS. L.Dt.: 10-8-2025, Ph:99634 72800, 99634 72819, 94935 32525
AJB-70

లీజు / అద్దెకు
» శ్రీ అవినాష్, లాడ్జి, 2వ లైను, 4వ క్రాస్ రోడ్డు, జవహర్ ఆటోనగర్, విజయవాడ రన్నింగ్‌లో ఉన్న లాడ్జి 9 రూములు, హాల్, ఫర్నిచర్, టీవీలతో సహా సంప్ర: ✆ 99519 01540
AJB-235726

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించబడు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
GST 5% Extra
ప్రతి అవసరానికి - వేగవంతమైన ఫలితం
REAL ESTATE | SITUATION VACANT | TO LET | AUTOMOTIVE | COMPUTERS | HEALTH CARE | EDUCATION | ENTERTAINMENT
రూ॥ 220/- కలర్ 30% EXTRA
మచిలీపట్నం : 99854 11610, గుడివాడ : 99854 09737, చల్లపల్లి : 99854 11331, మైలవరం : 99854 00421, నందిగామ : 99854 11620, నూజివీడు : 99854 02464, తిరువూరు : 99854 09207, ఉయ్యూరు, పామర్రు : 99854 09737



ఆంధ్రజ్యోతి
ఆంధ్రజ్యోతి బిల్డింగ్స్, సర్వే నెం. 70/1 & 2, వెదురుపావులూరు, ముస్తాబాద, గన్నవరం మండలం, కృష్ణాజిల్లా.
అందిస్తోంది
సిటీ / జిల్లా ప్రకటనలకు 25% డిస్కౌంట్
జోన్ ప్రకటనలకు 15% డిస్కౌంట్
మచిలీపట్నం, పెడన : 99854 11610,
చల్లపల్లి : 99854 11331, గుడివాడ : 99854 09737,
ఉయ్యూరు, పామర్రు : 99854 09737

ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కోసం సంప్రదించాల్సిన నెంబర్లు
✆ 99854 11610, 99854 11331

ఆంధ్రజ్యోతి దినపత్రిక కావాల్సిన వారు ఈ కింది నెంబర్లను సంప్రదించగలరు
✆ సర్క్యులేషన్ మేనేజర్ 9985411604,
డీజీఎం : 9885821929, బీఎం : 99854 11234